PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను.**

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 170 | 24 గురువారం సెప్టెంబర్ 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

# బీసీ అభ్యర్థిగా తప్పనిసరిగా విజయం సాధిస్తా...

## రాజంపేట మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలి

## టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌కు దొంతం శివ ప్రసాద్ వినతి

**అమరావతి (ప్రజాసీమ)**

తనకు రాజంపేట మున్సిపల్ అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే తప్పనిసరిగా విజయం సాధించి తెలుగుదేశం జెండా ఎగరవేస్తానని టిడిపి రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి దొంతం శివప్రసాద్ రాష్ట్ర టిడిపి అధ్యక్షున్ని కోరారు. బుధవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ని రాజంపేట పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధి దొంతం శివ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాబోయే రాజంపేట మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ తరపున మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని పల్లా శ్రీనివాస్ ని దొంతం శివ ప్రసాద్ కోరారు. తాను బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తినని, పార్టీ కోసం ఎంతోకాలంగా పనిచేస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్నానని రాష్ట్ర అధ్యక్షుడి దృష్టికి తీసుకెళ్లారు. బీసీ వర్గాలకు రాజకీయంగా మరింత ప్రాధాన్యత కల్పించే విధంగా తనకు ఈ అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బీసీలకు ఎప్పుడూ పెద్దపీట వేస్తుందని, బీసీల రాజకీయ సాధికారతకు పార్టీ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. పార్టీ అధిష్ఠానం అన్ని అంశాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు. రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి జగన్మోహన్ రాజు నాయకత్వంలో రాజంపేట మున్సిపాలిటీ ఇప్పటికే అభివృద్ధి పథంలో ముందుకు పోతున్న నేపథ్యంలో తనకు చైర్మన్ అవకాశం కల్పిస్తే ఇంచార్జి ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని దొంతం శివ ప్రసాద్ తెలిపారు.



తన అభ్యర్థిత్వాన్ని పార్టీ అధిష్ఠానం సానుకూలంగా పరిశీలిస్తుందనే నమ్మకం ఉందని ఆయన పేర్కొన్నారు.

# బెంగాల్‌లో మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించండి..

## సీఈసీపై విమర్శల నేపథ్యంలో మమత డిమాండ్

పాత ఓటర్ల జాబితాతో బెంగాల్‌లో మళ్లీ ఎన్నికలు జరపాలని మమత డిమాండ్

- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను అరెస్టు చేయాలని మమత వ్యాఖ్య
- దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని మమత ప్రకటన
- 30 లక్షల ఓటర్ల పేర్లు తొలగించారని అభిషేక్ ఆరోపణ
- ఇద్దరు ఈసీలు 'సర్'పై అభ్యంతరాలు తెలిపినట్లు వార్తల నేపథ్యంలో వ్యాఖ్యలు



పశ్చిమ బెంగాల్‌లో మరోసారి రాజకీయ వేడి రాజుకుంది. ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సర్) వివాదం మరోసారి ముదురుతోంది. 'సర్' సహా ఓటర్ల తొలగింపు, చేర్పు వంటి కీలక నిర్ణయాలపై ఎన్నికల సంఘం కమిషనర్లు అభ్యంతరం వ్యక్తం చేశారన్న వార్తలు దీనికి ఆజ్యం పోశాయి. ఈ నేపథ్యంలో మాజీ సీఎం మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. పాత ఓటర్ల జాబితాతో బెంగాల్‌లో మరోసారి అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ను అరెస్ట్ చేయాలని కోరారు. జ్ఞానేశ్ కుమార్ సీఈసీగా ఉన్నంతకాలం దేశవ్యాప్తంగా నిరసనలు చేపడతామని ప్రకటించారు. ఈ అంశంపై ఇండియా కూటమి భాగస్వామ్యాలతో చర్చించామన్నారు. త్వరలో సమావేశం అవుతామని తెలిపారు. టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీ కూడా ఎన్నికల సంఘంపై తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీకి ప్రయోజనం చేకూర్చేందుకు బెంగాల్ ఓటర్ల జాబితా నుంచి 30 లక్షల పేర్లను ఉద్దేశపూర్వకంగా తొలగించారని ఆరోపించారు. ...మిగతా 2 లో...

# సీఈసీకి తెలిసే రిగ్గింగ్ జరిగితే...!:

- ఎన్నికల కమిషన్‌పై ప్రియాంక గాంధీ తీవ్ర వ్యాఖ్యలు
- ఎన్నికల రిగ్గింగ్ గురించి తెలిసి సీఈసీ అనుమతిస్తే దేశద్రోహమని వ్యాఖ్య
- ఈసీలో అవకతవకలపై వస్తున్న కథనాలు అత్యంత తీవ్రమైనవని వ్యాఖ్య
- ఈ ఘటనపై సరైన దర్యాప్తు జరిపి బాధ్యులను శిక్షించాలని డిమాండ్



కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా కేంద్ర ఎన్నికల కమిషన్‌తో పాటు ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్‌పై సంచలన ఆరోపణలు చేశారు. ఎన్నికల్లో అవకతవకలు జరుగుతున్నాయని తెలిసి కూడా సీఈసీ వాటిని అనుమతించి ఉంటే, అటువంటి చర్య దేశద్రోహం కిందకే వస్తుందని ఆమె తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బుధవారం తన వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని నీలంబూరులో విలేకరులతో మాట్లాడిన సందర్భంగా ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల కమిషన్ (ఈసీ) పనితీరులో అక్రమాలు చోటుచేసుకున్నాయని, కమిషనర్ల మధ్య విభేదాలు ఉన్నాయని వెలువడిన మీడియా కథనాలపై ఆమె స్పందించారు. ఈ పరిణామాలు ప్రజాస్వామ్యానికి "అత్యంత ప్రమాదకరం" అని ఆమె అభివర్ణించారు. ఈ వ్యవహారంపై నిష్పక్షపాత విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ...మిగతా 2 లో...

# పంచ సూత్రాలతో అమరావతి నిర్మాణం..

## భవిష్యత్ ప్రణాళికలను వివరించిన చంద్రబాబు

- తుళ్లూరు మండలంలో ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌కు సీఎం చంద్రబాబు శంకుస్థాపన
- ఈ కేంద్రం ప్రపంచంలోనే అత్యుత్తమ కంటి వైద్యశాలగా నిలవాలని ఆకాంక్ష
- పంచ సూత్రాల ఆధారంగా అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా నిర్మిస్తున్నామని వెల్లడి
- క్వాంటం వ్యాలీ, హెల్త్ కేర్ హబ్‌గా ఏపీని తీర్చిదిద్దుతామని హామీ
- రాజధాని కోసం భూములు త్యాగం చేసిన రైతులకు ముఖ్యమంత్రి ప్రత్యేక అభినందనలు

ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలో మరో కీలక ముందడుగు పడింది. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ (ఎల్వీపీఈఐ) నూతన క్యాంపస్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం శంకుస్థాపన చేశారు. తుళ్లూరు మండలం అబ్బరాజుపాలెంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ, అమరావతిని ప్రపంచం మెచ్చే నగరంగా, విజ్ఞానం, ఆరోగ్యం, సాంకేతికతకు కేంద్రంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఈ నూతన కేంద్రం కేవలం రాష్ట్రానికే కాకుండా, ప్రపంచ కంటి వైద్య రంగంలోనే ఒక మైలురాయిగా నిలవాలని ఆకాంక్షించారు. ప్రపంచంలోనే నంబర్ వన్ కావాలి ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "40 ఏళ్ల క్రితం లాభాపేక్ష లేకుండా, కేవలం ప్రజాసేవ అనే లక్ష్యంతో ప్రారంభమైన ఎల్వీ ప్రసాద్ ఇన్‌స్టిట్యూట్, ఇప్పటివరకు మూడు కోట్ల మందికి చికిత్స అందించి చరిత్ర సృష్టించింది. దేశంలో నెంబర్ 1, ఆసియాలో నెంబర్ 2, ప్రపంచంలో 6వ స్థానంలో ఉన్న ఇంతటి ప్రతిష్టాత్మక సంస్థ మన అమరావతికి రావడం గర్వకారణం" అని అన్నారు. ఈ సంస్థకు 12 ఎకరాల భూమి కేటాయించామని, భవిష్యత్తులో అవసరమైతే మరిన్ని భూములు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. "అమరావతిలో ఏర్పాటయ్యే ఈ కేంద్రం ప్రపంచంలోనే నెం.1గా నిలవాలి. చికిత్స, పరిశోధన, పునరావాసం.. ఇలా కంటికి సంబంధించిన ఏ విషయంలోనైనా ప్రపంచం అమరావతి వైపు చూడాలి" అని ఆయన ఆకాంక్షించారు. సంవత్సరానికి మూడు లక్షల మందికి సేవలు అందించడమే కాకుండా, పరిశోధన, విద్య, శిక్షణ, కమ్యూనిటీ ఐ హెల్త్ వంటి విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ బృహత్కార్యానికి మూలపురుషులైన డాక్టర్ జి.ఎన్. రావు, ప్రధాన దాత జాస్తి వెంకట్‌లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఐదు సూత్రాలతో అమరావతి నిర్మాణం అమరావతి కేవలం ఒక నగరం కాదని, అది ఒక భవిష్యత్ దర్శనమని చంద్రబాబు అన్నారు. ఐదు ప్రధాన సూత్రాల (పంచ సూత్రాలు) ఆధారంగా నగరాన్ని నిర్మిస్తున్నట్లు వివరించారు. 1. నో పోల్ సిటీ: విద్యుత్, టెలిఫోన్ తీగలన్నీ భూగర్భంలోనే ఉంటాయి. వీధుల్లో స్తంభాలు కనిపించవు. 2. బ్లూ సిటీ: కృష్ణా నది, ఇన్ లాండ్ కాలువలతో నగరం జలకళతో ఉట్టిపడుతుంది. గోదావరి-కృష్ణా అనుసంధానంతో నదిలో నీటికి కొరత ఉండదు. 3. గ్రీన్ సిటీ: నగరంలో 50% పైగా పచ్చదనం ఉంటుంది. ఇక్కడి నేల స్వభావం వల్ల పచ్చదనం ఏపుగా పెరిగి ఆహ్లాదకర వాతావరణాన్ని అందిస్తుంది. 4. గ్రీన్ ఎనర్జీ: కాలుష్య రహిత, పునరుత్పాదక ఇంధనాన్ని మాత్రమే వినియోగిస్తాం. నగరాన్ని నెట్-జీరో కార్బన్ సిటీగా తీర్చిదిద్దుతాం. ఇక్కడ నివసించే వారి ఆయుష్షు 25 ఏళ్లు పెరుగుతుంది. 5. డీప్ టెక్నాలజీ: అత్యాధునిక సాంకేతికతను జీవితంలోని ప్రతి అణువులో భాగం చేస్తాం. టెక్నాలజీ హబ్‌గా అమరావతి గతంలో తాను ఐటీకి ప్రాధాన్యత ఇస్తే, ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ వంటి డీప్ టెక్నాలజీలపై దృష్టి సారించినట్లు సీఎం తెలిపారు. "ప్రపంచంలో ఆరు దేశాల్లో మాత్రమే ఉన్న క్వాంటం టెక్నాలజీని అమరావతికి తీసుకొచ్చాం. ఐబీఎం, టీసీఎస్ వంటి సంస్థలతో కలిసి 133 క్యూబిట్ సామర్థ్యంతో క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటికే 21 క్వాంటం స్టార్టప్‌లు వచ్చాయి. అక్టోబర్ 3న ఐదు కళాశాలల్లో మన వాళ్లు తయారు చేసిన క్వాంటం కంప్యూటర్లను ప్రారంభిస్తున్నాం. మన యువతకు ప్రోత్సాహం ఇస్తే ప్రపంచాన్నే జయిస్తారు" అని ఆయన అన్నారు. స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, సెమీ కండక్టర్ క్లస్టర్లతో అమరావతి భవిష్యత్ సాంకేతికతకు చిరునామాగా మారుతుందన్నారు. విజ్ఞానం, ఆరోగ్యానికి కేంద్రం అమరావతిని ఒక నాలెడ్జ్ ఎకానమీ, హెల్త్ కేర్ ఎకోసిస్టమ్‌గా తీర్చిదిద్దుతున్నామని చంద్రబాబు తెలిపారు. "ఇప్పటికే ఎస్ఆర్ఎం, విట్, అమృత యూనివర్సిటీలు వచ్చాయి. త్వరలో బిట్స్ పిలానీ, ఎక్స్ఎల్ఆర్ఐ వంటి సంస్థలు రాబోతున్నాయి. మరోవైపు ఎయిమ్స్, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్, కిమ్స్, ఇప్పుడు ఎల్వీ ప్రసాద్ వంటి సంస్థలతో అమరావతి గ్లోబల్ హెల్త్ హబ్‌గా మారుతుంది. రేపు ప్రపంచమంతా వైద్యం కోసం అమరావతికి వచ్చే రోజు దగ్గరలోనే ఉంది" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రూ.60,000 కోట్ల విలువైన రోడ్లు, ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లు, అంతర్జాతీయ విమానాశ్రయం వంటి మౌలిక సదుపాయాలు నగరాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తాయని వివరించారు. రైతుల త్యాగం చరిత్రాత్మకం రాజధాని నిర్మాణం కోసం భూములు త్యాగం చేసిన రైతులను సీఎం మరోసారి అభినందించారు. "మీరు చేసిన త్యాగం రాష్ట్ర ప్రయోజనాలను కాపాడింది. ల్యాండ్ పూలింగ్ విధానం, మీ పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. భావితరాలకు మీరు ఆదర్శంగా నిలుస్తారు" అని కొనియాడారు. యువతకు పిలుపు ఈ కార్యక్రమానికి హాజరైన యువతను ఉద్దేశించి మాట్లాడుతూ, "మనం ఒక స్ఫూర్తిదాయకమైన కాలంలో ఉన్నాం. టెక్నాలజీ, నాలెడ్జ్ అందుబాటులో ఉన్నాయి. కావాల్సిందల్లా సరైన నాయకత్వం. ఆకాశమే హద్దుగా ఆలోచించి, అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రపంచాన్ని జయించే శక్తి మన యువతకు ఉంది" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎల్వీ ప్రసాద్ సంస్థ ప్రతినిధులు, దాతలు, రైతులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. 2027 డిసెంబర్ 27 నాటికి ఈ కేంద్రాన్ని పూర్తిచేసి ప్రారంభిస్తామని సంస్థ ప్రతినిధులు హామీ ఇచ్చినట్లు సీఎం తెలిపారు.



# విన్నారు.. స్పందించారు.. పరిష్కరించారు

## పిఠాపురం ప్రజా వినతులకు ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ తక్షణ స్పందన

**పిఠాపురం (ప్రజా సీమ )**



పిఠాపురం నియోజకవర్గం పర్యటన సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజల నుంచి అందిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అధికారులను ఆదేశించారు. పర్యటనలో ప్రజలు సమర్పించిన వినతిపత్రాలను బుధవారం స్వయంగా పరిశీలించిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు తక్షణమే వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. సమస్యల పరిష్కారానికి అధికారులు బాధ్యతగా, మానవతా దృక్పథంతో పని చేయాలని స్పష్టం చేశారు. ఆరు గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు గ్రామాల్లో స్థానిక పాలనను మరింత బలోపేతం చేయడంతోపాటు, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు తమ గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాలు ఏర్పాటు చేయాలని అమరవిల్లి, కొమరగిరి, గోర్స, నవఖండ్రవాడ, చేబ్రోలు, దుర్గాడ గ్రామాల ప్రజలు శ్రీ పవన్ కళ్యాణ్ ని కోరారు. ఈ మేరకు తమ సమస్యలను వివరిస్తూ వినతి పత్రాలను సమర్పించారు. ప్రజల విజ్ఞప్తిపై తక్షణమే స్పందించిన శ్రీ పవన్ కళ్యాణ్ , ఆయా గ్రామాల అవసరాలను పరిగణనలోకి తీసుకుని ఒక్కో గ్రామ పంచాయతీ భవనానికి రూ.32 లక్షల చొప్పున, మొత్తం ఆరు భవనాల నిర్మాణానికి రూ.1.92 కోట్ల నిధులను కేటాయించారు. గ్రామ పంచాయతీ భవనాల ఏర్పాటుకు అవసరమైన ప్రక్రియను వెంటనే చేపట్టడంతోపాటు, నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

మిగతా 2లో

# సీఈసీకి తెలిసే రిగ్గింగ్ జరిగితే...!:

మొదటిపేజీ తరువాయి

ఓటర్ల జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) సందర్భంగా పేర్ల తొలగింపు సహా పలు ఇతర అంశాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అసమ్మతి వ్యక్తం చేశారన్న కథనాలను ఈ సందర్భంగా ఆమె ప్రస్తావించారు. మహారాష్ట్ర, హర్యానా రాష్ట్రాల్లో లక్షలాది మంది ఓటర్ల పేర్లను జాబితా నుంచి అక్రమంగా తొలగించారని గత కొంతకాలంగా వస్తున్న ఆరోపణలను ఆమె గుర్తుచేశారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా జరగకపోతే లేదా ఈసీయే అక్రమాలకు సహకరిస్తే, అది ప్రజాస్వామ్యంపై జరిగిన గొడ్డలిపెట్టుగా పరిగణించాల్సి ఉంటుందని అన్నారు. అయితే, ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన నిర్ణయాలన్నీ ఏకగ్రీవం గానే తీసుకున్నామని ఎన్నికల కమిషన్ ఇదివరకే స్పష్టం చేయడం గమనార్హం.

# అంబానీని వెనక్కి నెట్టిన అదానీ.. తగ్గిన ముఖేశ్ అంబానీ సంపద!

మొదటిపేజీ తరువాయి

ఈ నివేదిక ప్రకారం, గౌతమ్ అదానీ, ఆయన కుటుంబం సంపద 13 శాతం వృద్ధితో రూ. 9.23 లక్షల కోట్లకు చేరింది. అదే సమయంలో, ముఖేశ్ అంబానీ సంపద 10 శాతం తగ్గి రూ. 8.63 లక్షల కోట్లకు పరిమితమైంది. దీంతో అదానీ సుమారు రూ. 59,400 కోట్ల ఆధిక్యంతో అంబానీని వెనక్కి నెట్టారు. ఈ జాబితాలో ఆర్సెలర్‌మిట్టల్ యజమాని ఎల్.ఎన్. మిట్టల్ కుటుంబం 93 శాతం వృద్ధితో, రూ. 3.39 లక్షల కోట్ల సంపదతో మూడో స్థానంలో నిలిచింది.ఈ ఏడాది జాబితాలో మహిళా సంపన్నుల సంఖ్య గణనీయంగా పెరగడం గమనార్హం. కొత్తగా 131 మంది మహిళలు ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు. మహిళల విభాగంలో రూ. 2.79 లక్షల కోట్ల సంపదతో రోష్నీ నాడార్ మల్హోత్రా అగ్రస్థానంలో నిలిచారు. దేశంలో డాలర్ బిలియనీర్ల సంఖ్య కూడా రికార్డు స్థాయిలో 391కి చేరింది. అత్యధిక సంపన్నులు ఉన్న నగరంగా ముంబై ప్రథమ స్థానంలో నిలవగా, బెంగళూరు, ఢిల్లీ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.సాంకేతిక రంగం నుంచి కొత్త సంపన్నుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగానికి చెందిన 19 మంది ఈ జాబితాలో స్థానం సంపాదించగా, వారిలో 15 మంది కొత్తవారు కావడం విశేషం. క్వాంటం కంప్యూటింగ్ విభాగం నుంచి తొలిసారిగా బెంగళూరుకు చెందిన నాగేంద్ర నాగరాజ రూ. 1,700 కోట్ల సంపదతో ఈ జాబితాలో చేరారు

# 'సమయం వస్తుంది.. మిమ్మల్ని వదలం': ఎన్నికల సంఘంపై రాహుల్ గాంధీ ఫైర్

మీరు చేస్తున్నది తప్పు. ఇది దేశద్రోహం. సమయం వస్తుంది. మిమ్మల్ని పట్టుకుంటాం. తప్పించుకోలేరు" అని అందులో పేర్కొన్నారు.ఈ వ్యాఖ్యలకు కారణమైన వివాదం ఓ పత్రిక ప్రచురించిన పరిశోధనాత్మక కథనంతో మొదలైంది. పది నెలల వ్యవధిలో ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి పలు నిర్ణయాలపై కనీసం 14 సార్లు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు ఆ కథనం పేర్కొంది. కొత్త ఓటర్ల చేర్పు, ఓటర్ల పేర్ల తొలగింపు, ఓటర్ల డేటాబేస్ నిర్వహణ వంటి అంశాలు అందులో ఉన్నట్లు తెలిపింది.అయితే ఈ కథనాన్ని ఎన్నికల సంఘం తిరస్కరించింది. ఇద్దరు కమిషనర్లు కొన్ని అంశాలపై అభిప్రాయాలు, సూచనలు మాత్రమే చేశారని.. అధికారికంగా ఎలాంటి భిన్నాభిప్రాయం నమోదు కాలేదని ఈసీ వర్గాలు తెలిపాయి. 'సర్' సహా అన్ని నిర్ణయాలు ముగ్గురు కమిషనర్ల ఆమోదంతో ఏకగ్రీవంగానే తీసుకున్నట్లు స్పష్టం చేశాయి.మరోవైపు కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం కూడా ఈ వ్యవహారంపై స్పందించారు. ఇటీవలి సంవత్సరాల్లో ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాలన్నింటినీ పార్లమెంటరీ కమిటీ సమీక్షించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం కొనసాగుతున్న 'సర్' ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని కోరారు.

# బెంగాల్‌లో మళ్లీ అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించండి.. సీఈసీపై విమర్శల నేపథ్యంలో మమత డిమాండ్

మొదటిపేజీ తరువాయి

హర్యానా, బీహార్‌లోనూ ఇలాంటి చర్యలు జరిగాయని అన్నారు. జ్ఞానేశ్ కుమార్‌ను తొలగించి, ఎన్నికల సంఘం వ్యవహారాలపై కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు.అయితే ఎన్నికల సంఘం ఈ ఆరోపణలను ఖండించింది. 'సర్' సహా అన్ని కీలక నిర్ణయాలు ముగ్గురు ఎన్నికల కమిషనర్ల ఏకగ్రీవ ఆమోదంతోనే తీసుకున్నామని స్పష్టం చేసింది. అధికారులు చర్చల సమయంలో వివిధ అభిప్రాయాలు, సూచనలు ఇవ్వడం సాధారణ పరిపాలనా ప్రక్రియలో భాగమేనని తెలిపింది. ఓటర్ల హక్కులను కాపాడేందుకే ఈ ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొంది.

# ఇది ఎల్ నినో కాదు..

మొదటిపేజీ తరువాయి

బుధవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ ప్రసంగించారు."కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విద్యుత్ కోతలు తప్పవని తాము ముందే హెచ్చరించామని, ఇప్పుడు అదే నిజమవుతోందని" కేటీఆర్ పేర్కొన్నారు. "కాంగ్రెస్ వచ్చింది.. కరెంట్ పోయింది" అంటూ ఆయన ప్రభుత్వానికి చురకలంటించారు. బీఆర్ఎస్ హయాంలో విద్యుత్ వ్యవస్థ అత్యంత పటిష్ఠంగా నడిచిందని, కానీ కాంగ్రెస్ పాలనలో పరిస్థితి దారుణంగా మారిందని విమర్శించారు. అనేక సబ్‌స్టేషన్ల పరిధిలో రోజుకు 6 గంటలకు మించి విద్యుత్ సరఫరా కావడం లేదని పత్రికల్లో వస్తున్న కథనాలను ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు.విద్యుత్ కోతలకు ప్రభుత్వం ఎల్ నినోను సాకుగా చూపుతోందని, అయితే అసలు కారణం ప్రభుత్వ వైఫల్యమేనని కేటీఆర్ ఆరోపించారు. జెన్‌కో వద్ద తగినంత బొగ్గు నిల్వలు లేవని, సింగరేణి నుంచి ఏకంగా 40 లక్షల టన్నుల బొగ్గు మాయమైందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. బొగ్గు అందుబాటులో ఉన్నప్పటికీ థర్మల్ విద్యుత్ కేంద్రాలను, నీరు లేదన్న సాకుతో జల విద్యుత్ కేంద్రాలను మూసివేశారని దుయ్యబట్టారు. రైతులకు 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేస్తామన్న హామీని ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

మొదటిపేజీ తరువాయి

# విన్నారు.. స్పందించారు.. పరిష్కరించారు

లి గొల్లప్రోలు డ్రైనేజీల సమస్యకు సత్వర స్పందన

గొల్లప్రోలు మున్సిపాలిటీలోని డ్రైనేజీ వ్యవస్థను శ్రీ పవన్ కళ్యాణ్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. వర్షాలు కురిసిన సమయంలో డ్రెయిన్లు పొంగిపొర్లడంతో మురుగు నీరు ఇళ్లలోకి, రహదారులపైకి చేరి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సమస్య తీవ్రతపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్న శ్రీ పవన్ కళ్యాణ్ - డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు . సమస్యకు పరిష్కారం చూపేందుకు సుమారు రూ.4.50 కోట్ల వ్యయం అవుతుందని అధికారులు అంచనా వేశారు. అదే విధంగా రాయవరం రోడ్డు, తాటిపర్తి రోడ్డు, మెయిన్ రోడ్డులో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను కూడా స్థానికులు శ్రీ పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పాడా, మున్సిపల్ నిధులను వినియోగించి ఆయా ప్రాంతాల్లో అవసరమైన డ్రైనేజీ పనులు చేపట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని శ్రీ పవన్ కళ్యాణ్ గారు సంబంధిత అధికారులను ఆదేశించారు. గొల్లప్రోలు మున్సిపాలిటీలో పెరుగుతున్న పారిశుద్ధ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని, శానిటేషన్ పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు రూ. 25 లక్షలతో జేసీబీని మంజూరు చేశారు.

లి వలస కూలీల సమస్యలపై ఆరా

నియోజక వర్గం పరిధిలో పని చేస్తున్న వలస కూలీలతో శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాగునీరు, తాత్కాలిక వసతి, విద్యుత్ సౌకర్యం, రేషన్ అందించాలని వలస కూలీలు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు, వలస కూలీలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. తాగు నీరు, తాత్కాలిక వసతి, విద్యుత్, రేషన్ వంటి సౌకర్యాలు అందేలా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.

ఆలయాల అభివృద్ధికి రూ.1.50 కోట్లు కేటాయింపుఆలయాల అభివృద్ధి, భక్తులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం ప్రజల నుంచి అందిన అర్జీలను పరిశీలించిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు... ప్రజల విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని దేవాదాయ శాఖ అధికారులతో మాట్లాడి, ఆయా ఆలయాల అభివృద్ధి పనులకు మొత్తం రూ.1.50 కోట్ల నిధులు కేటాయించేలా చొరవ తీసుకున్నారు. ఇందులో భాగంగా విరవలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం, కోనేరు అభివృద్ధి పనులకు రూ.కోటి, కొండేవరం కోదండ రామాలయం అభివృద్ధికి రూ.25 లక్షలు, ఫక్రుద్దీన్‌పాలెంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం, కనకదుర్గ ఆలయాల అభివృద్ధికి రూ.25 లక్షలు కేటాయించారు.

కొండెవరం విద్యుత్ సమస్యకు పరిష్కారంయు.కొత్తపల్లి మండలం కొండెవరం గ్రామస్తులు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. గ్రామంలోని ఇందిరా కాలనీ సమీపంలో ప్రమాదకరంగా ఉన్న 11 కేవీ విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్‌ను సురక్షిత ప్రాంతానికి తరలించాలని గ్రామస్తులు చాలాకాలంగా అధికారులను కోరుతూ వస్తున్నారు. పిఠాపురం నియోజకవర్గ పర్యటన సందర్భంగా ఈ సమస్యను గ్రామస్థులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకువచ్చి వినతి పత్రం సమర్పించారు. ప్రజల భద్రతకు సంబంధించిన సమస్య కావడంతో ఆయన తక్షణమే స్పందించి, విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్‌ను సురక్షిత ప్రాంతానికి తరలించేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆదేశాలతో అధికారులు వెంటనే స్పందించి, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్‌ను సురక్షిత ప్రాంతానికి తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని సమస్యను శ్రీ పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకువచ్చిన వెంటనే పరిష్కారం లభించడంతో కొండేవరం గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

పిఠాపురం--రాజమండ్రి బస్సు సర్వీసు ఏర్పాటుపిఠాపురం నుంచి రాజమండ్రికి నేరుగా బస్సు సర్వీసు లేకపోవడంతో ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించాలని పిఠాపురం నియోజకవర్గ ప్రజలు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి విజ్ఞప్తి చేశారు. ప్రజల అభ్యర్థనపై స్పందించిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఏపీఎస్‌ఆర్టీసీ అధికారులతో మాట్లాడి, పిఠాపురం--రాజమండ్రి మధ్య బస్సు సర్వీసును త్వరలో ప్రారంభించేలా చర్యలు చేపట్టారు. వీటితోపాటు ఎఫ్‌కే పాలెం ప్రాంతంలో ఆంజనేయ స్వామి ఆలయం నుంచి ఈబీసీ కాలనీ వరకు 0.98 కి.మీ మేర డ్రైనేజీ నిర్మించాలని స్థానికులు అర్జీ సమర్పించగా, ప్రజల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న శ్రీ పవన్ కళ్యాణ్ గారు రూ.1.35 కోట్లతో పనులు చేపట్టేందుకు ఆమోదం తెలిపారు. చందుర్తి గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని స్థానికులు కోరగా 162 చదరపు మీటర్ల స్థలంలో నిర్మాణానికి రూ.25 లక్షలు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. సర్పవరం ప్రాంతంలో ప్రజల రాకపోకలకు సౌకర్యంగా సీసీ రోడ్డు నిర్మించాలని ప్రజలు అర్జీ సమర్పించగా రూ.6 లక్షలతో పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారు. అలాగే వాకతిప్ప ప్రాంతంలో 0.2 కి.మీ మేర సీసీ డ్రైనేజీ నిర్మించాలని గ్రామస్తులు కోరగా రూ.10 లక్షలతో పనులు చేపట్టేందుకు అనుమతులు ఇచ్చారు. కొండెవరం ప్రాంతంలో 1.7 కి.మీ మేర ప్రధాన సీసీ డ్రైనేజీ నిర్మించాలని ప్రజలు విజ్ఞప్తి చేయగా, వారి అభ్యర్థనను పరిశీలించి రూ.1.20 కోట్లతో పనులు చేపట్టేందుకు ఆదేశాలు జారీ చేశారు. పింఛన్లు మంజూరు చేయాలని పలువురు శ్రీ పవన్ కళ్యాణ్ గారికి అర్జీలు సమర్పించారు. వారి అభ్యర్థనలను పరిశీలించిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు సానుకూలంగా స్పందించి, అర్హతను పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు అర్హతపై విచారణ నిర్వహించిన అధికారులు, పింఛన్ల మంజూరు కోసం ప్రతిపాదనలను హెడ్ ఆఫీసుకు పంపించారు.

# కొత్తపల్లి చెరువులో అర కొర ఏర్పాట్లతో వినాయక నిమజ్జనం

**అంబేద్కర్ బొమ్మ ప్రాంతంలో అసలు అభ్యంతరాలు లేవు... సౌకర్యాలు కల్పించడంలో అధికారుల నిర్లక్ష్యం . హై మాస్.విద్యుత్ దీపాలు కరవు.. జనరేటర్స్ కరువు సెల్‌ఫోన్ లైట్లే దిక్కు । చెరువంతా గుర్రపు చెట్లు, మొక్కలతో నిండినా పట్టించుకోని అధికారులు**

(ప్రజాసీమ)

వినాయక నిమజ్జనానికి కొత్తపల్లి చెరువును సిద్ధం చేస్తున్నామని అధికారులు చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం భక్తులకు అవసరమైన సౌకర్యాలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. నిమజ్జన ప్రాంతంలో విద్యుత్ లైటింగ్, భద్రత, పారిశుద్ధ్యం తదితర సౌకర్యాలు అరకొరగా ఉండటంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అంబేద్కర్ బొమ్మ ప్రాంతంలో అభ్యంతరాలు తొలగినా.. ఏర్పాట్లు ఏవీ?

కొత్తపల్లి అంబేద్కర్ బొమ్మ ప్రాంతంలో గత కొన్ని సంవత్సరాలుగా వినాయక నిమజ్జన కార్యక్రమాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. అయితే పలు కారణాలతో అక్కడ నిమజ్జనంపై అభ్యంతరాలు వ్యక్తమైన సందర్భాలు ఉన్నాయని వారు పేర్కొంటున్నారు.ఈ ఏడాది గణేష్ నవరాత్రులు ప్రారంభమైన రెండు, మూడు రోజులకే ఈ విషయాన్ని మున్సిపల్ శాఖతో పాటు ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా, సంబంధిత వ్యక్తి సానుకూలంగా స్పందించి నిమజ్జనానికి సహకరించేందుకు ముందుకు వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు.అయినా నిమజ్జనం జరిగే ప్రాంతంలో ముందస్తుగా విద్యుత్ లైన్లు, లైటింగ్‌తో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించకపోవడం విస్మయానికి గురిచేస్తోందని వారు అంటున్నారు.

### విద్యుత్ దీపాలు కరవు.. సెల్‌ఫోన్ లైట్లతో నిమజ్జనమా?

నిమజ్జన ప్రాంతంలో తగినంత విద్యుత్ లైటింగ్ లేకపోవడంతో రాత్రి వేళల్లో భక్తులు సెల్‌ఫోన్ లైట్లను ఉపయోగించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని స్థానికులు చెబుతున్నారు.వేలాది మంది భక్తులు, గణేష్ విగ్రహాలు తరలివచ్చే ప్రాంతంలో కనీసం సరైన లైటింగ్ కూడా లేకపోవడం భద్రతా పరంగా ఆందోళన కలిగించే అంశమని వారు పేర్కొంటున్నారు. చీకట్లో నిమజ్జనం నిర్వహించడం వల్ల ప్రమాదాలకు అవకాశం ఉండటంతో అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు.

### చెరువు చుట్టూ లైట్లు.. ఇక్కడ మాత్రం ఎందుకు చీకట్లు?

కొత్తపల్లి చెరువు నుంచి మల్కాపూర్ మీదుగా 16వ డివిజన్ పరిధిలోని కొత్తపల్లి ప్రాంతం వరకు కొంతమేర లైటింగ్ ఏర్పాట్లు చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే చెరువు దాటిన తర్వాత కొన్ని ప్రాంతాల్లో అవసరమైన లైటింగ్, ఇతర సౌకర్యాలు కనిపించకపోవడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. చెరువు వరకు ఏర్పాట్లు చేసి.. చెరువు దాటితే మా పరిధిలోకి రాదన్నట్లుగా అధికారులు వ్యవహరిస్తున్నారా?" అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వినాయక నిమజ్జనం నేపథ్యంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పోలీసు, మున్సిపల్ అధికారులు చర్యలు చేపడుతున్నప్పటికీ నిమజ్జన మార్గం మొత్తం ఒకే విధంగా సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.



### చెరువు సుందరీకరణకు శిలాఫలకం..

### మొక్కల తొలగింపులో మాత్రం వైఫల్యం?

కొత్తపల్లి చెరువు సుందరీకరణకు గత ఐదు, ఆరు నెలల క్రితం నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించి శిలాఫలకం ఏర్పాటు చేసినట్లు స్థానికులు గుర్తుచేస్తున్నారు. అయితే ప్రస్తుతం చెరువులో గుర్రపు చెట్లు, ఇతర నీటి మొక్కలు చెరువు విస్తీర్ణమంతా విస్తరించి కనిపిస్తున్నాయని వారు చెబుతున్నారు. చెరువు సుందరీకరణలో భాగంగా నీటిలో విస్తరించిన ఈ మొక్కలను తొలగించాల్సి ఉన్నప్పటికీ, అధికారులు ఆ దిశగా తగిన చర్యలు తీసుకోలేదనే విమర్శలు వస్తున్నాయి. చెరువులో మొక్కలు విపరీతంగా పెరిగి నీటి విస్తీర్ణాన్ని ఆక్రమించడంతో పాటు చెరువు నిర్వహణకు కూడా సమస్యగా మారుతున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.

### ప్రమాదం జరిగాకే చర్యలు తీసుకుంటారా?

వినాయక నిమజ్జనానికి భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో లైటింగ్, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య శిబిరాలు, తాగునీరు, పారిశుధ్యం, అత్యవసర సేవలు, పోలీసు బందోబస్తు వంటి అంశాలపై ముందస్తు ప్రణాళిక అవసరమని స్థానికులు చెబుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి నిమజ్జన ప్రాంతాన్ని పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అంబేద్కర్ బొమ్మ ప్రాంతంలో నిమజ్జనానికి అభ్యంతరాలు తొలగి సహకారం లభించినప్పటికీ.. అధికార యంత్రాంగం మాత్రం అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో ఎందుకు వెనుకబడిందన్నదే ఇప్పుడు స్థానికుల్లో ప్రధాన ప్రశ్నగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొత్తపల్లి చెరువు నిమజ్జన ప్రాంతంతో నిమజ్జన మార్గాన్ని పరిశీలించి, అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

# రేవంత్ రెడ్డికి నెల రోజుల డెడ్ లైన్ విధించిన కవిత

వైఫల్యాలను ఎండగడుతూ, సీఎంకు నెల రోజుల గడువు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ వ్యవధిలోగా ప్రభుత్వ ఆసుపత్రుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, గిరిజన గూడేలకు రహదారి సదుపాయాలు కల్పించాలని, కేంద్ర నిధుల వివరాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రులకు నిధులు కేటాయించకపోతే ఆదివాసీలతో కలిసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా 'ఘెరావ్' చేపడతామని హెచ్చరించారు. రిమ్స్‌లో 150 ఏసీలు ఉన్నా ఒక్క మెకానిక్ కూడా లేకపోవడం, హెల్త్ డిపార్ట్‌మెంట్‌లో రూ.500 కోట్ల ఆరోగ్యశ్రీ బకాయిలు పెండింగ్‌లో ఉండటం వైద్యారోగ్య రంగంపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని దుయ్యబట్టారు.

# సీఎం చంద్రబాబు సారధ్యంలో పట్టణాల అభివృద్ధికి కీలక అడుగు

## - టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి రామకృష్ణ హర్షం





**మదనపల్లె (ప్రజా సీమ) :**

కుప్పం పర్యటనలో వున్న సిఎం చంద్రబాబునాయుడుని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ దంపతులు మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మదనపల్లె నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా హెచ్.ఎ.ఎం విధానంలో రూ.11,360 కోట్ల విలువైన మున్సిపల్ మౌలిక వసతుల ప్రాజెక్టులకు సీఎం చంద్రబాబునాయుడు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు.అభివృద్ధి,మౌలిక వసతులు,ప్రజా సంక్షేమం రాష్ట్ర చరిత్రలో కీలక ఘట్టంగా నిలిచిందని రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ,టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి కొనియాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపు రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతోంద న్నారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా సారాధ్యంలో మదనపల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందంజ వేస్తోందన్నారు.నియోజకవర్గ అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయించాలని త్వరగా ఆయన సుముఖత వ్యక్తం చేశారని,త్వరలో జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించాలని సూచించినట్లు వారు తెలిపారు.పట్టణంలో నిర్వహిస్తున్న పార్టీ కార్యక్రమాలను సీఎంకి వివరించగా ప్రత్యేకంగా అభినందించారని వారు హర్షం వ్యక్తం చేశారు.

# డీఎస్సీపై గొడ్డలి పార్టీ చేస్తున్న దుష్ప్రచారాలను నమ్మొద్దు

## టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి

**సిద్ధవటం ప్రజా సీమ**

రాష్ట్రంలో నిరుద్యోగుల కలల నోటిఫికేషన్ అయిన డీఎస్సీ పై "గొడ్డలి పార్టీ" నాయకులు కావాలనే కుట్రపూరితంగా దుష్ప్రచారం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శనివారపు మోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, నిరుద్యోగుల్లో లేనిపోని అపోహలు సృష్టించి వారి భవిష్యత్తుతో ఆడుకోవడమే లక్ష్యంగా ఆ పార్టీ నేతలు అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీ ఫైల్‌పైనే మొదటి సంతకం చేసిందని మోహన్ రెడ్డి గుర్తుచేశారు. అత్యంత పారదర్శకంగా, ఎక్కడా ఎటువంటి అవకతవకలకు తావులేకుండా ఉద్యోగాల భర్తీ ప్రక్రియను నిర్వహించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంటే, తప్పుడు ప్రచారాలతో అభ్యర్థులను గందరగోళానికి గురిచేయడం దుర్మార్గమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.గత ఐదేళ్ల కాలంలో నిరుద్యోగులను నట్టేట ముంచిన వారు, ఇప్పుడు నిరుద్యోగులకు మేలు జరుగుతుంటే ఓర్వలేక ఏడుస్తున్నారని విమర్శించారు. నిరుద్యోగ అభ్యర్థులెవరూ ఇలాంటి తప్పుడు, రాజకీయ ప్రేరేపిత ప్రచారాలను నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం పారదర్శక విధానాలకే కట్టుబడి ఉందన్న ఆయన, అభ్యర్థులు ఎలాంటి ఆందోళనలకు లోనుకాకుండా పూర్తి ఏకాగ్రతతో పరీక్షలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తప్పుడు వార్తలు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.




### సిద్దవటం 11వ బెటాలియన్‌లో

# కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్ రిహార్సల్‌ను పరిశీలించిన









## జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్

**సిద్ధవటం ప్రజా సీమ**

కడప: ఈ నెల 26 న జరగనున్న కడప పోలీస్ శిక్షణా కేంద్రం, భాకరాపేట 11వ బెటాలియన్‌లో శిక్షణ పొందుతున్న 548 కానిస్టేబుళ్ల పాసింగ్ అవుట్ పరేడ్‌కు సంబంధించి నిర్వహించిన రిహార్సల్‌ను జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐ.పి.ఎస్. గారు బుధవారం సాయంత్రం పరిశీలించారు.ఈ సందర్భంగా శిక్షణలో ఉన్న కానిస్టేబుళ్ల పరేడ్ కవాతు, డ్రిల్, మార్చింగ్, కమాండ్లకు అనుగుణంగా స్పందించే విధానం, క్రమశిక్షణ, సమన్వయం తదితర అంశాలను ఎస్పీ గారు నిశితంగా పరిశీలించారు.పాసింగ్ అవుట్ పరేడ్‌లో ప్రతి ఒక్కరూ పూర్తి క్రమశిక్షణ, సమయపాలన, ఆత్మవిశ్వాసంతో పాల్గొనాలని ఎస్పీ గారు సూచించారు. పోలీసు విధుల్లో క్రమశిక్షణ, శారీరక దారుఢ్యంతో పాటు ప్రజల పట్ల బాధ్యత, నిబద్ధత, సేవాభావం అత్యంత కీలకమని పేర్కొన్నారు.శిక్షణలో పొందిన నైపుణ్యాలను భవిష్యత్తులో విధుల్లో సమర్థవంతంగా వినియోగిస్తూ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని సూచించారు. పాసింగ్ అవుట్ పరేడ్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పక్కాగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో 11వ బెటాలియన్ కమాండెంట్ ఆనంద్ రెడ్డి, కడప డి.టి.సి డి.ఎస్పీ అబ్దుల్ కరీం, బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ రాజశేఖర్, పోలీసు సిబ్బంది, శిక్షణలో ఉన్న కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు ఐక్యతకు ప్రతీకలు....

## గణపయ్య లడ్డూకు భక్తుల్లో ఎంతో ప్రత్యేకత.......

## మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్..

## క్యాన్వాసింగ్ ఏజెంట్స్ అసోసియేషన్ లడ్డూ వేలం పాటలో రూ.1,31,116లకు దక్కించుకున్న వ్యాపారి గౌని ఉకలాద్రి....

**ప్రజా సీమ**

గణేష్ ఉత్సవాలను క్యాన్వాసింగ్ ఏజెంట్స్ అసోసియేషన్ గత 35 ఏళ్ళు గా ఐక్యత తో భక్తి భావాన్ని పెంపొందించేలా నిర్వహించుకోవడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. బుధ వారం కోదాడ క్యాన్వాసింగ్ ఏజెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో వర్తక సంఘం వీధి లో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద నిమజ్జనం సందర్భంగా నిర్వహించిన పూజలు, లడ్డూ పాట లో ఆయన మాట్లాడారు.గణపయ్య ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కోదాడ పట్టణంలో క్యాన్వాసింగ్ ఏజెంట్స్ అసోసియేషన్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారనీ కొనియాడారు. ఈ సందర్భంగా నిర్వహించిన గణపయ్య లడ్డూ ప్రసాదం వేలం పాటకు భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. క్యాన్వాసింగ్ ఏజెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు గట్ల కోటేశ్వరరావు నిర్వహించిన లడ్డూ వేలం పాటలో వ్యాపారి గౌని ఉకలాద్రి రూ.1,31,116లకు లడ్డూను దక్కించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ఉకలాద్రి కుటుంబ సభ్యులకు లడ్డూ అందజేసి అభినందించారు. అనంతరం గణనాథుడి విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో ఊరేగింపుగా తీసుకెళ్లి భక్తుల జయజయధ్వానాల మధ్య నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో క్యాన్వాసింగ్ ఏజెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అర్వపల్లి హను మంత రావు, కార్యదర్శి గడ్డం రామ్ బాబు,ఉపాధ్యక్షుడు చాప గోవిందరావు, సహాయ కార్య దర్శి ఓరుగంటి శ్రీనివాస్,కోశాధికారి సముద్రాల బద్రీష్, అసోసియేషన్ సభ్యులు పర్వతాలు, రఘు, మధు,సురేందర్, బొడ్ల నాగేశ్వరావు, గట్ల కోటేశ్వరరావు, బిఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు నయీం,అసోసియేషన్ సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



# ఏదులాబాద్‌లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

**ప్రజా సీమ**

11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని పురస్కరించుకుని ఘట్కేసర్ మండలం ఏదులాబాద్‌లోని ఆయుర్వేద ఆసుపత్రిలో బుధవారం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరానికి హాజరైన ప్రజలకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా వైద్యులు సూచనలు, సలహాలు అందించారు మధుమేహం, రక్తపోటు తదితర ఆరోగ్య సమస్యలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆయుర్వేద వైద్యం, ఔషధ మొక్కల వినియోగం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, జీవనశైలిలో చేయాల్సిన మార్పులపై ప్రజలకు వివరించారు . ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైనప్పుడు వైద్యుల సలహా మేరకు చికిత్స పొందాలని డా. శ్రీదేవి సూచించారు. ఆయుర్వేద వైద్య విధానం, సహజ ఆరోగ్య పరిరక్షణ పద్ధతులపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే జాతీయ ఆయుర్వేద దినోత్సవ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు




# గణేశ్ నిమజ్జనం: 25న సెలవు, వేలాదిమంది పోలీసులతో భారీ బందోబస్తు

## గణేశ్ నిమజ్జనం సందర్భంగా 25న జీహెచ్‌ఎంసీ పరిధిలో సెలవు

## ఏఐ టెక్నాలజీ, డ్రోన్లతో నిమజ్జన ప్రక్రియపై ప్రత్యేక నిఘా

## నిమజ్జనం రోజు నగరంలోకి ప్రైవేట్ బస్సులు, లారీలకు అనుమతి నో

## డీజేలు, అసభ్య నృత్యాలపై కఠిన చర్యలని సీపీ హెచ్చరిక

హైదరాబాద్‌లో వినాయక నిమజ్జనం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 25వ తేదీన (శుక్రవారం) జీహెచ్‌ఎంసీ పరిధిలో సాధారణ సెలవు ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు, నిమజ్జనోత్సవాలను ప్రశాంత వాతావరణంలో ముగించేందుకు పోలీసు యంత్రాంగం భారీ బందోబస్తును ఏర్పాటు చేసింది. మొత్తం 28,400 మంది సిబ్బందిని భద్రుంజూరు చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు వెలువరించింది. ఈ సెలవుకు బదులుగా నవంబర్ 14వ తేదీన (రెండో శనివారం) పనిదినంగా పరిగణించనున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజూ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

### నిమజ్జన ఏర్పాట్లపై సజ్జనార్

నిమజ్జన ఏర్పాట్లపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. నగర పరిధిలో 20,000 మంది, ఇతర జిల్లాల్లో 8,400 మంది సిబ్బందితో పటిష్ఠ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది నిఘా కోసం అత్యాధునిన్లు, 10,000 సీసీటీవీ కెమెరాల ద్వారా నిమజ్జన ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. హుసేలు వినియోగం, మండపాల వద్ద అసభ్యకర పాటలు, నృత్యాలపై కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో పాత వీడియోలు లేదా తప్పుడు ప్రచారాలను వ్యాప్తి చేయవద్దని ప్రజలకు సూచించారు. ఖైరతాబాద్ గణనాథుని దర్శన గడువు నేటి (బుధవారం) అర్ధరాత్రితో ముగియనుంది. నిమజ్జనం రోజున నగరంలోకి ప్రైవేట్ బస్సులు, భారీ ట్రక్కుల ప్రవేశానికి అనుమతి లేదని పోలీసులు స్పష్టం చేశారు.

ప్రజాసీమ

# స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయులపై వైసీపీ దాడి బాధాకరం

## - టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**

స్పోర్ట్స్ కోటా ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులపై ఆధారాలు లేని ఆరోపణలు చేస్తూ కించపరచడం సరికాదని, వారిపై వైసిపి నాయకుల దాడి బాధకరమని టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం. వేణుగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం కష్టపడి చదివి, నిబంధనల ప్రకారం ఎంపిక ప్రక్రియలో పాల్గొని ఉపాధ్యాయ పోస్టులను సాధించుకున్న అభ్యర్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా రాజకీయ ఆరోపణలు చేయడం అత్యంత దురదృష్టకర విషయమన్నారు. విజయవాడలో వైసీపీ నేతలు నిర్వహిస్తున్న ఆందోళనలు, నిరసనలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని, డీఎస్సీ నియామకాల్లో అవకతవకలకు సంబంధించిన నిర్దిష్ట ఆధారాలు ఉంటే, వాటిని సంబంధిత అధికారుల ముందు లేదా న్యాయస్థానంలో సమర్పించి చట్టపరంగా పరిశీలించు కోవచ్చని సూచించారు. ఆధారాలు లేకుండా అభ్యర్థులపై ఆరోపణలు చేయడం ద్వారా వారి భవిష్యత్తు, గౌరవానికి భంగం కలిగించవద్దని కోరారు. నియామక ప్రక్రియపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే వాటిని చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.




# పుల్లంపేటను కరువు మండలంగా ప్రకటించాలి.

## సాగునీరు,తాగునీటిసమస్యలపై సీపీఐఎంపీడీవో కు వినతిపత్రం

## - ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన హెచ్చరిక

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

తిరుపతి జిల్లా పుల్లంపేట మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించి రైతులు, ప్రజలను ఆదుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర సీపీఐ పిలుపు మేరకు పుల్లంపేట మండల కార్యదర్శి రాజబోయిన సల్వన్ కుమార్ ఆధ్వర్యంలో మండల ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాసులు కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జ్యోతి చిన్నయ్య మాట్లాడుతూ, గత ఐదేళ్లుగా సరిపడా వర్షాలు లేకపోవడంతో పుల్లంపేట మండలంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. సాగునీరు లేక రైతులు పంటలు సాగు చేయలేని పరిస్థితి ఏర్పడిందని, తాగునీటి కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. భూగర్భ జలాలు గణనీయంగా పడిపోవడంతో బోర్లు ఎండిపోతున్నాయని, అనేక గ్రామ పంచాయతీల్లో తాగునీటి సరఫరా సక్రమంగా లేక ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాభావంపై శాస్త్రవేత్తలు ముందుగానే హెచ్చరించినప్పటికీ ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. ప్రస్తుత కరువు పరిస్థితులను జాతీయ విపత్తుగా పరిగణించి, రైతులకు ప్రత్యేక సహాయ ప్యాకేజీ ప్రకటించాలని, తాగునీరు, సాగునీటి సమస్యల పరిష్కారానికి అత్యవసర చర్యలు చేపట్టాలని సీపీఐ డిమాండ్ చేసింది. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులు, పేద ప్రజలకు ఉపశమనం కల్పించకపోతే రానున్న అసెంబ్లీ సమావేశాల సందర్భంగా రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని జ్యోతి చిన్నయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యవర్గ సభ్యురాలు చింతలపూరి నాగమ్మ, సీపీఐ నాయకులు చిన్న రామయ్య తదితరులు పాల్గొన్నారు.



# మండల పరిషత్ పాలకవర్గం పదవీకాలం ముగింపు

## - జడ్పీటిసి, ఎంపిటిసి లకు సన్మానం

**వేంపల్లె ప్రజాసీమ:**

మండల పరిషత్ పాలకవర్గం పదవీకాలం ముగింపు సందర్భంగా స్థానిక ఎంపిడిఓ సభా భవనంలో చివరి సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఎంపిపి ఎన్.గాయిత్రీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండలంలోని వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజా సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న ఎంపిటిసి సభ్యులను ఎంపిడిఓ కుళాయమ్మ ఘనంగా సత్కరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాల అభివృద్ధికి ఎంపిటిసిల కృషి పట్ల ప్రశంసించారు. అలాగే జడ్పీటిసి పదవీకాలం ముగింపు నేపథ్యంలో ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఎం.రవికుమార్ రెడ్డిని శాలువతో ఘనంగా సత్కరించారు. జడ్పీటిసి సభ్యునిగా ఈ ఐదేళ్ల తన పదవీకాలంలో వేంపల్లె మండలాభివృద్ధికీ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు. పదవీకాలం ముగిసినా ప్రజా సేవల్లో కొనాసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కుళాయమ్మ, డిప్యూటీ ఎంపిడిఓ రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రముఖ పుణ్యక్షేత్రంగా హత్యరాల,





**ఆధ్యాత్మికకు, భక్తికి నిలయంగా రాజంపేట**

**హత్యరాలలో ప్రతి పౌర్ణమి కి గంగా హారతి**

**ఆలయంలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక కృషి**

**పంచలోహ విగ్రహాల వితరణ..**

**తెదేపా టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు**

**రాజంపేట,(ప్రజా సీమ)**

రాజంపేట గడ్డ భక్తికి,ఆధ్యాత్మికతకు నెలవు అని,అన్నమయ్య,కన్నప్ప వంటి మహా భక్తుల జన్మస్థలి అయిన రాజంపేటను టెంపుల్ టూరిజం హబ్ గా అభివృద్ధి పరచేందుకు కృషి చేస్తామని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. బుధవారం హత్యరాల శ్రీ కామాక్షి సమేత త్రేతేశ్వర స్వామి ఆలయ కమిటీ,గిరి ప్రదక్షణ కమిటీ,దక్షిణ దయ అపర కర్మ సేవా ట్రస్ట్ వారి సమక్షంలో జగన్ మోహన్ రాజు పంచలోహ విగ్రహాలను వితరణ చేశారు. ఈ సందర్భంగా స్థానిక నియోజకవర్గ పార్టీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ టెంపుల్ టూరిజంను అభివృద్ధి పరచాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఐటి మరియు విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు ల ఆదేశాల మేరకు రాజంపేటలో పరమ పవిత్రమైన హత్యరాల పుణ్యక్షేత్రంలో భక్తులకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడంతోపాటు ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి పరుస్తామని చమర్తి జగన్ మోహన్ రాజు తెలిపారు. ఆలయ కమిటీ,గిరి ప్రదక్షిణ కమిటీ,టీటీడీ వేద పండితులు వారి సహకారంతో ఇకపై ప్రతి పౌర్ణమికి కాశీలో వలె గంగా హారతి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. భక్తులు జాతక మరియు గ్రహదోషాలు పోగొట్టుకోవడంతోపాటు సంకల్పానికి దైవ బలం తోడయ్యే విధంగా హత్యరాల పుణ్యక్షేత్రంలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని,భక్తులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పునీతులు కావాలని కోరారు. గిరి ప్రదక్షణ సమయంలో అవసరమైతే పాఠశాలలకు సంబంధించిన బస్సులతో పాటు ఆర్టీసీ యాజమాన్యంతో మాట్లాడి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసే విధంగా కూడా కృషి చేస్తామని తెలియజేశారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని వారి సంకల్పాలు నెరవేర్చుకుని తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆలయ అర్చకులు,గిరి ప్రదక్షణ కమిటీ సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త, సంపద తయారీ కేంద్రం పరిశీలించిన పంచాయతీ సెక్రెటరీ,

**సిద్దవటం ప్రజా సీమ**

మండలంలోని, పెద్దపల్లి గ్రామపంచాయతీ మిట్టపల్లి గ్రామంలో ఉన్న చెత్త సంపద తయారీ కేంద్రాన్ని బుధవారం, పంచాయతీ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు పరిశీలించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చెత్త సంపద తయారీ కేంద్రం సంబంధించి స్థల నిర్ధారణ చేసి నూతనంగా కాంపౌండ్ నిర్మాణ పనులు చేపడతామని తెలిపారు,, షెడ్డును తిరిగి అందుబాటులోకి తీసుకొచ్చి ప్రజలకు ఆరోగ్యం, పంచాయతీకి సంపద, వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని, రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు, సంపద తయారీ కేంద్రాన్ని ప్రారంభించుటకు ప్రజలు గ్రామ పెద్దలు సహకరించాలన్నారు ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ మనీషా, తదితరులు పాల్గొన్నారు



# దన్వంతరి జయంతి సందర్భంగా హెచ్‌డీసీ కాలనీలో ఉచిత ఆయుష్ వైద్య శిబిరం

## ఆయుర్వేదంతో దీర్ఘకాలిక వ్యాధులకు చెక్!: డాక్టర్ భారతీదేవి

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

దన్వంతరి జయంతి సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పుల్లంపేట మండలం ప్రకాష్‌నగర్ హెచ్‌డీసీ కాలనీలో ఆయుష్ (ఆయుర్వేద) వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పుల్లంపేట ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ భారతి దేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరానికి స్థానిక ప్రజలు విశేషంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ భారతి దేవి మాట్లాడుతూ దన్వంతరిని ఆయుర్వేద వైద్య దైవంగా పురాణాలు పేర్కొన్నాయని, ఆయుర్వేదం భారతదేశపు ప్రాచీన వైద్య విధానమని తెలిపారు. జీవనశైలి, ఆహారపు అలవాట్లలో మార్పులతో అనేక వ్యాధులను నియంత్రించడంలో ఆయుర్వేదం కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. శిబిరంలో రోగులకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మధుమేహం, కీళ్ల నొప్పులు, జీర్ణ సమస్యలు, చర్మ వ్యాధులు తదితర దీర్ఘకాలిక వ్యాధులపై అవగాహన కల్పించారు. ఆయుర్వేద మందుల ఉపయోగాలు, వాటిని తీసుకునే విధానం గురించి వివరించి మొత్తం 53 మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యశాల ఎం.ఎన్.ఓసుబ్బరాయుడు, ప్రకాష్‌నగర్ హెచ్‌డీసీ కాలనీ గ్రామస్తులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# ఇన్చార్జ్ బలోపేతం చేస్తుంటే కోవర్టులు కుట్రలు పన్నుతున్నారు,,

## పల్లా శ్రీనివాస్ ని కలిసిన శివనారాయణ చౌదరి

**రాజంపేట (ప్రజా సీమ)**



కోవర్టుల భరతం పడితేనే టిడిపి రాజంపేట నియోజకవర్గంలో మరింత బలోపేతం అవుతుందని, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు టిడిపిని బలోపేతం చేసి ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తుంటే కొందరు కోవర్టులు ప్రతిపక్ష పార్టీలతో చేతులు కలిపి కుట్రలు పన్నుతున్నారని టిడిపి సీనియర్ నాయకులు, కడప జిల్లా కమ్మ సంఘం అధ్యక్షులు శివ నారాయణ చౌదరి తెలియజేశారు. బుధవారం అమరావతి నందుతెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ ని శివనారాయణ చౌదరి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా శివనారాయణ చౌదరి రాష్ట్ర అధ్యక్షులతో రాజంపేట నియోజకవర్గంలో టీడీపీ రాజకీయ వ్యవహారాల గురించి వివరించడం జరిగింది.రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి జగన్మోహన్ రాజు నాయకత్వంలో పార్టీ బలోపేతం అవుతున్నదని, రాబోవు స్థానిక ఎన్నికల్లో రాజంపేట నియోజకవర్గ వ్యాప్తంగా జరగబోయే ఏ ఎన్నిక అయినా వందకు వంద శాతం కూటమి అభ్యర్థులను గెలిపించుకునే విధంగా టీడీపీ ఇంచార్జి జగన్మోహన్ రాజు కృషి చేస్తున్నారని, కానీ కొంత మంది పార్టీలో కోవర్టులుగా మారి పార్టీ బలహీన ఆడేలా చేస్తున్నారని,పార్టీ కార్యకర్తలకు అన్యాయం చేసిన వైసీపీ వాళ్ళు పార్టీలోకి వస్తున్నారని ఇలాంటి వారితో పార్టీకి ఇబ్బందికలుగుతుందని వివరించారు. అలాగే నిత్యం పార్టీ కి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వారిపై దృష్టి సారించి వారిపై చర్యలు తీసుకోవాలని, రాజంపేట నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం అవుతుందని, గతంతో పోల్చుకుంటే నాయకులు కార్యకర్తలు ఏకతాటిపైకి వస్తున్నారని, ఇలాంటి సమయంలో తిరిగి ప్రతిపక్ష పార్టీలకు రద్దుచేకూర్చేలా కొందరు వ్యక్తులు కోవర్టులుగా మారి కుట్రలు పొందుతూ పార్టీని రాజంపేటలో ఎదగకుండా చేసేందుకు పనిచేస్తున్నారని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని అధిష్టానం ముందుకు వెళితే రాజంపేటలో తెలుగుదేశం జెండా ఎగరడం ఖాయమని ఆయన పల్లాకు వివరించారు. ఈ విషయమై

రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ స్పందిస్తూ ఈ వ్యవహారాలు అన్నీ మాకు తెలుసుననీ, కోవర్టులు కొందరు ఇతర పార్టీ వారిని ప్రోత్సహిస్తున్నారని వాటి పై పార్టీ క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని,అలాంటి వారిని ప్రోత్సహించబోమని, రాజంపేట నియోజకవర్గం లో ప్రతి టిడిపి నాయకుడు కార్యకర్త టీడీపీ ఇంచార్జి జగన్మోహన్ రాజు తో కలిసి పనిచేయాలని, రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం జెండా రాజంపేట నియోజకవర్గంలో రెపరెపలాడించి అధిష్టానానికి కానుకగా ఇవ్వాలని ఆయన సూచించారనీ తెలిపారు.

ప్రజాసీమ

## కడపలో ఐదు నెలల శిశువుకు అరుదైన శస్త్రచికిత్స

# విజయవంతం

### ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో క్లిష్టమైన కణితి తొలగింపు

### పీడియాట్రిక్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ సునీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శస్త్రచికిత్స

కడప సెప్టెంబర్ 23



(ప్రజాసీమ):

ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, కడపలో ఐదు నెలల శిశువుకు అరుదైన, క్లిష్టమైన శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన శిశువు తరచూ వాంతు లతో బాధపడుతుం డటంతో కుటుంబ సభ్యులు కడపలోని ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తీసుకువచ్చారు. వైద్యులు పరీక్షలు, స్కానింగ్ నిర్వహించగా శిశువు కడుపులో సుమారు 15 ఐ 10 సెంటీమీటర్ల పరిమాణంలో కణితి ఉన్నట్లు గుర్తించారు. ఈ కణితి కడుపు, ప్యాంక్రియాస్‌తో పాటు ప్రధాన రక్తనాళాలకు అత్యంత సమీపంలో ఉండటంతో శస్త్రచికిత్స సవాలుగా మారింది. అయినప్పటికీ పీడియాట్రిక్ సర్జరీ విభాగాధిపతి డాక్టర్ సునీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలోని వైద్య బృందం ఈ నెల 17 సెప్టెంబర్ 2026న అత్యంత జాగ్రత్తగా శస్త్రచికిత్స నిర్వహించి, ప్రధాన రక్తనాళాలు, కడుపు, ప్యాంక్రియాస్‌కు ఎలాంటి నష్టం కలగకుండా కణితిని పూర్తిగా తొలగించింది. ఈ అరుదైన శస్త్రచికిత్సలో డాక్టర్ సునీల్ కుమార్ రెడ్డితో పాటు డాక్టర్ పి.వి. రమణ, డాక్టర్ సుకుమార్, డాక్టర్ సులక్షణ, మౌనిక పాల్గొన్నారు. అనస్థీషియా విభాగానికి చెందిన డాక్టర్ రాఘవేంద్ర, డాక్టర్ సోమశేఖర్ మరియు వారి బృందం శస్త్రచికిత్సకు సహకరించారు. శస్త్రచికిత్స అనంతరం శిశువు సంతృప్తికరంగా కోలుకుని ఆరోగ్యంగా ఉండటంతో ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. రెట్రోపెరిటోనియల్ టెరటోమా కణితి అత్యంత అరుదుగా సంభవిస్తుందని, సుమారు రెండు లక్షల మంది శిశువుల్లో ఒకరికి ఈ రకమైన కణితి కనిపించే అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. సకాలంలో శస్త్రచికిత్స చేసి కణితిని తొలగించకపోతే దాని పరిమాణం పెరిగి కడుపులోని వివిధ అవయవాలు, రక్తనాళాలపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని, కొన్ని సందర్భాల్లో క్యాన్సర్‌గా



మారే అవకాశం కూడా ఉంటుందని తెలిపారు. శస్త్రచికిత్స విజయవంతం కావడంతో శిశువు తల్లిదండ్రులు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. జీజీహెచ్ సూపరింటెండెంట్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ వైద్య బృందాన్ని అభినందించారు. ఈ సందర్భంగా పీడియాట్రిక్ సర్జరీ విభాగాధిపతి, ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఇటీవల కాలంలో అరుదైన కణితులతో పాటు కిడ్నీ ట్యూమర్లు, సాక్రోకాక్సిజియల్ టెరటోమా వంటి క్లిష్టమైన కణితులకు కూడా విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహించి తొలగించినట్లు తెలిపారు. చిన్నారుల్లో ఇలాంటి అరుదైన కణితులను సకాలంలో గుర్తించి తగిన చికిత్స అందించడం ద్వారా తీవ్రమైన సమస్యలను నివారించవచ్చని చెప్పారు. కడపతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన ప్రజలకు కూడా ఇలాంటి క్లిష్టమైన శస్త్రచికిత్సలు ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఈ అధునాతన వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్, ప్రొఫెసర్ డాక్టర్ సునీల్ కుమార్ రెడ్డి కోరారు.

## గ్రంథాలయ పఠనంతో సంపూర్ణ విజ్ఞానం

- గ్రంథాలయాలకు పూర్వవైభవం తీసుకురావడమే లక్ష్యం
- ఏపీ పబ్లిక్ లైబ్రరీస్ సంచాలకులు ఎ.కృష్ణమోహన్ స్పష్టం

మదనపల్లె (ప్రజా సీమ)

: గ్రంథాలయ పఠనంతో సంపూర్ణ విజ్ఞాన వికాసం లభిస్తుందని ఏపీ పబ్లిక్ లైబ్రరీస్ సంచాలకులు ఎ.కృష్ణమోహన్ పేర్కొన్నారు.బుధవారం అన్నమయ్య జిల్లా పర్యటనలో భాగంగా మదనపల్లెలోని ప్రధాన శాఖ గ్రంథాలయాన్ని ఆయన సందర్శించారు.ముందుగా గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంతకుమారి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ గ్రంథాలయాల నిర్వహణ తీరు అద్భుతంగా ఉందని,రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలులోకి తీసుకొచ్చిన లైబ్రరీ యాప్ వినియోగిస్తున్నారని,మరింత మందిని యాప్ వినియోగించేలా చూడాలని గ్రంథాలయ అధికారిణి పనితీరును ఆయన ప్రశంసించారు.గ్రంథాలయ వ్యవస్థకు పూర్వవైభవం తీసుకురావడానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతోందన్నారు. గ్రంథాలయాల ఆవశ్యకతను నిరుద్యోగులు,విద్యార్థులకు తెలియజేయాలన్నారు.ప్రస్తుతం సిబ్బంది కొరత,జాబ్ క్యాలెండర్ విడుదలైన నేపథ్యంలో గ్రంథాలయంలోని పుస్తక విభాగం పనివేళలను ఉదయం 10 నుండి సాయంత్రం 4 గంటల వరకు మార్చే ప్రతిపాదనలు పంపితే ఆమోదిస్తామన్నారు.ప్రస్తుతం గ్రంథాలయంలో అన్నిరకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని,పోటీ పరీక్షలకు సంబంధించిన స్టడీ మెటీరియల్ నిరుద్యోగులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు.విద్యార్థులు,నిరుద్యోగులు గ్రంథాలయాలను చక్కగా సద్వినియోగం చేసుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శర్మ,గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంత కుమారి గ్రంథాలయ అధికారి రెడ్డెప్ప,భాస్కర్ రెడ్డి జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



## నిస్వార్థ ప్రజాసేవకుడు డాక్టర్ అప్పినపల్లె భాస్కరాచారి

- మదనపల్లె ప్రెస్ క్లబ్ నందు ఘనంగా జన్మదిన వేడుకలు

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు,ఏబీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు,లయన్స్ క్లబ్ జోనల్ కమిటీ మెంబర్,నేషనల్ సెక్రటరీ ఆఫ్ అల్ ఇండియా గోల్డ్ స్మిత్స్ అసోసియేషన్,నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఆఫ్ ది విశ్వకర్మ మహాసభ,డాక్టర్ అప్పినపల్లె భాస్కరాచారి జన్మదిన వేడుకలు బుధవారం మదనపల్లె ప్రెస్ క్లబ్ కార్యాలయంలో పాత్రికేయుల సమక్షంలో అట్టహాసంగా జరిగాయి.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి,శాలువాతో ఘనంగా సన్మానించి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ కల్మషం లేని వ్యక్తిత్వం,ప్రజల మంచి కోరే మనస్తత్వం,మచ్చలేని నాయకత్వం,మా మనసులో మీరే పదిలం,ప్రతిక్షణం ప్రజాహితం,ప్రతి శ్వాస ప్రజల ధ్యాస ఉన్నటువంటి డాక్టర్ అప్పినపల్లె భాస్కరచారి పుట్టినరోజుని మా అందరి సమక్షంలో జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు.మదనపల్లె లయన్స్ క్లబ్ ద్వారా వేలాది మంది నిరుపేదలకు ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు చేయించి వారి జీవితాల్లో వెలుగులు నింపారని కొనియాడారు.రాబోయే మున్సిపల్ ఎన్నికలలో ఇటువంటి ఆదర్శవంతమైన వ్యక్తులు పోటీ చేసి విజయం సాధించాలని,అప్పుడే మన మదనపల్లి పట్టణం బహుముఖంగా అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు.అయన భవిష్యత్తులో గొప్ప స్థితికి ఎదగాలని,మన మదనపల్లికు బంగారు భవిష్యత్ కల్పిస్తారని ఆశిస్తున్నామన్నారు.సేవా కార్యక్రమాలలో నిర్విరామ కృషి చేస్తున్న ఆయన ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.




# సమస్యల పరిష్కారంలో తీవ్ర నిర్లక్ష్యం

- సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు అసంతృప్తి
- అస్తవ్యస్తంగా పంచాయతీ వ్యవస్థ
- రేషన్ దుకాణాల్లో చక్కెర పంపిణీ నిల్

వేంపల్లె ప్రజాసీమ:

మండలంలో ఆయా సమస్యల పరిష్కారంలో తీవ్ర నిర్లక్ష్యం నెలకొని ఉందని ఎంపిటిసి సభ్యులు ఆరోపించారు. బుధవారం స్థానిక ఎంపిడిఓ సభా భవనంలో ఎంపిపి గాయిత్రీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు తమ ప్రాంతాల్లో నెలకొని ఉన్న వివిధ సమస్యలను సభా దృష్టికి తీసుకెళ్లారు. సెప్టెంబర్ నెల రేషన్ పంపిణీలో కేవలం బియ్యం మాత్రమే పంపిణీ చేశారని, చక్కెర పంపిణీ చేయలేదన్నారు. అలాగే పాపాగ్నినదిలో నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలతో భూగర్భ జలాలు అడుగంటి తాగు, సాగు నీటికి ఇబ్బందులు తలెత్తే పరిస్థితి ఉందని, రైతులు ఆ విషయంపై తహసీల్దార్ కి వినతిపత్రం అందజేస్తే.. వారిపై బెండోవర్ కేసులు బనాయించడం దేనికి నిదర్శనమన్నారు. స్థానిక వేంపల్లె గ్రామ పంచాయతీలో చెత్త సేకరణ సక్రమంగా లేదని, ఎక్కడ పడితే అక్కడే చెత్త కుప్పలు దర్శనమిస్తున్నాయని, డ్రైనేజీ కూడా అస్తవ్యస్తంగా మారిందన్నారు. దీంతో కుక్కలు, పందులు స్వైర విహారం చేస్తున్నాయని మండిపడ్డారు. దీని కారణంగా వ్యాధులు ప్రబలి స్థానిక ప్రజలు రోగాన బారిన పడుతున్నట్లు విన్నవించారు. కొన్ని ప్రాంతాల్లో వీధి లైట్లు వెలగడం లేదని, రాత్రి పూట అంధకారం నెలకొని ఉందన్నారు. పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ పరిష్కారం చూపలేక పోతున్నారని వాపోయారు. ప్రజల నుంచి పన్నుల వసూళ్లపై ఉన్న శ్రద్ధ ప్రజల



సమస్యల పరిష్కారంలో ఎందుకు లేదని ప్రశ్నించారు. అంతేకాకుండా తదితర అంశాలపై ఎంపిడిఓ కుళాయమ్మ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ప్రజాప్రతినిధులు కోరారు. అలాగే సంబంధిత అధికారులు తమ నివేదికలను సభా ముఖంగా వినిపించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి సభ్యుడు ఎం.రవికుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీలు రమణమ్మ, మెహతాజ్, ఎంపిటిసిలు కటిక చంద్రశేఖర్, మణిగోపాల్ రెడ్డి, రాజ్ కుమార్, రహంతుల్లా ఖాన్, భారతీ, హబిబుల్లా, అధికారులు, తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండండి

### వైద్యాధికారి, డాక్టర్ శ్రీ విద్య

సిద్ధవటం ప్రజా సీమ

వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మాధవరం ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ శ్రీ విద్య తెలిపారు, పరిసర ప్రాంతాలలో అపరిశుభ్రత లేకుండా, శుభ్రంగా పెట్టుకోవాలని తెలిపారు ఈ సందర్భంగా మండలంలోని, మాధవరం-1 గ్రామం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ఆమె మాట్లాడుతూ పరిసరాలు శుభ్రంగా పెట్టుకొని ప్రతి ఒక్కరు ఆరోగ్య వంతులుగా ఉండాలని వర్షా ప్రభావం వల్ల, గృహాల చుట్టూ, వర్షపు నీరు నిలువ లేకుండా ఉంచుకోవాలని తెలిపారు దగ్గు, జలుబు, జ్వరము ఉన్న పేషెంట్లు సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చికిత్స సేవలు అందుకోవాలని సూచించారు గ్రామాలలో పారిశుధ్యం నిల్వ లేకుండా చూసుకోవాలని, ప్రతి ఒక్కరూ కాల్చి చల్లార్చిన, త్రాగునీరు మాత్రమే తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు



# 600 ఎకరాల భూ ఆక్రమణపై మాట్లాడే అర్హత మీకు లేదు

- మాదిగ దళ పోరాట సమితి నేతలపై టీడీపీ ఎస్సీ సెల్ ఫైర్

### నల్లారి కుటుంబం 65 ఏళ్ల నిష్కళంక చరిత్రపై బురదజల్లొద్దు - టీడీపీ హెచ్చరిక

### వైసీపీ భూ దోపిడీపై 80 మంది రెవెన్యూ సిబ్బందితో సర్వే చేయించి లోకాయుక్తకు ఫిర్యాదు చేసింది మేమే

పీలేరు ప్రజాసీమ :

వైసీపీ హయాంలో 600 ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమయ్యాయని, దానిపై మౌనం వీడాలని మాదిగ దళ పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి ముల్లంగి చంద్రయ్య వ్యాఖ్యానించడం హాస్యాస్పదమని పీలేరు మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎన్. సుభాష్, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ కె. చంద్రయ్య మండిపడ్డారు.బుధవారం పీలేరు పట్టణం మార్కెట్ యార్డు ఆవరణలో వారు విలేకరులతో మాట్లాడుతూ.. పీలేరు మండలంలో వైసీపీ హయాంలో జరిగిన భూ ఆక్రమణలపై స్వయంగా తామే 80 మంది రెవెన్యూ సిబ్బందితో సర్వేలు నిర్వహించి లోకాయుక్తకు ఫిర్యాదు చేశామన్నారు. ఈ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారిందని, కొన్ని అక్రమ కట్టడాలను కూడా అధికారులు కూల్చివేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఆ కేసు న్యాయ శాఖ లోకాయుక్తలో విచారణలో ఉందని, తెరపైకి వచ్చినప్పుడు అసలు దోషులు ఎవరో తేలుతుందని స్పష్టం చేశారు.పీలేరు శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిపై వైసీపీ వాళ్లతో లోపాయికారీ ఒప్పందం అంటూ అనుచిత వ్యాఖ్యలు చేయడం సబబు కాదని హితవు పలికారు.

**నల్లారి కుటుంబం నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం:**

నల్లారి కుటుంబం రాష్ట్ర రాజకీయాల్లో నిజాయితీకి, న్యాయానికి కట్టుబడి ఉందని, గత 65 ఏళ్ల రాష్ట్ర రాజకీయ చరిత్రలో మచ్చలేని కుటుంబంగా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పేరు ప్రఖ్యాతలతో నిలిచిందని కొనియాడారు. అలాంటి కుటుంబంపై అభాండాలు వేయడం సరికాదని



దుయ్యబట్టారు.న్యాయ నిపుణుల పరిధిలో ఉన్న కేసులు తెరపైకి వచ్చినప్పుడే పరిష్కారం అవుతాయని, ఎమ్మెల్యేపై మాట్లాడే ముందు పూర్తి సమాచారం తెలుసుకోవాలని సూచించారు. ప్రతి విషయంలో ఎమ్మెల్యేను అంటగట్టడం మానుకోవాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పీలేరు రెవెన్యూ డివిజన్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎన్. సుబ్బయ్య, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఎస్, శివమ్మ, వార్డు మెంబర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఎర్రచందనం స్మగ్లర్లపై పోలీసుల ఉక్కుపాదం

## 09 మంది అరెస్ట్.. 87 దుంగలు, 5 వాహనాలు స్వాధీనం

## పునరావృత నేరస్తులపై పీడీ యాక్ట్ అమలు

## కడప జిల్లా ఎస్పీ నచ్చికేత్ విశ్వనాథ్ వెల్లడి





**కడప సెప్టెంబర్ 23 (ప్రజా సీమ):**

కడప డీపీఓలో బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ వివరాలు వెల్లడించి మాట్లాడుతూ.. ఎర్రచందనం అక్రమ నరికివేత, రవాణాపై కడప జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపారని తెలిపారు. జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు మన్నూరు, వీరబల్లి, ఖాజీపేట పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు, రెడ్ సాండర్స్ టాస్క్‌ఫోర్స్ సంయుక్తంగా నిర్వహించిన వరుస మెరుపుదాడుల్లో మొత్తం 09 మంది ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్టు చేశారని తెలిపారు. మూడు వేర్వేరు కేసుల్లో సుమారు 1,810 కిలోల బరువున్న 87 ఎర్రచందనం దుంగలు, అక్రమ రవాణాకు ఉపయోగించిన 5 వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. మన్నూరు అండర్‌గ్రౌండ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ లింగప్ప ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, కడప జిల్లా రెడ్ సాండర్స్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సి. శంకర్‌రెడ్డి, సిబ్బంది కలిసి 23 సెప్టెంబర్ 2026న రాజంపేట మండలం ఆకేపాడు క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. తిరుపతి వైపు నుంచి వచ్చిన కంటైనర్ వాహనాన్ని తనిఖీ చేయగా 42 ఎర్రచందనం దుంగలు బయటపడ్డాయి. పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించిన ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిని వడమంచి మురళి, పాలెపు మనోహర్, సునీల్ కుమార్‌గా గుర్తించారు.



వారి నుంచి 42 ఎర్రచందనం దుంగలు, సుమారు 1,037 కిలోల బరువు, అశోక్ లేలాండ్ కంటైనర్ లారీ, మారుతీ సుజుకీ ఎక్స్‌ఎల్6 కారును స్వాధీనం చేసుకున్నారు.వీరబల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో టి. సుండుపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఏ. సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు, రెడ్ సాండర్స్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది 22 సెప్టెంబర్ 2026న కొనేటివాండ్లపల్లి గ్రామ సమీపంలోని మామిడితోట వద్ద మెరుపుదాడి చేశారు. అక్కడ కొందరు వ్యక్తులు కారులోకి ఎర్రచందనం దుంగలను లోడ్ చేస్తుండగా, మరో వ్యక్తి మోటార్ బైక్‌తో కొంత దూరంలో ఉన్నాడు. పోలీసులను చూసి పలువురు పారిపోగా, కారులో ఉన్న సయ్యద్ షాబుద్దీన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి 08 ఎర్రచందనం దుంగలు, 179 కిలోల బరువు, ఒక ఇన్నోవా వాహనం, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఖాజీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్ కె. రమణారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు, రెడ్ సాండర్స్ టాస్క్‌ఫోర్స్ బృందం 22 సెప్టెంబర్ 2026న నాగసానిపల్లె పల్లె గ్రామానికి పడమర వైపున ఉన్న చిల్లకనుమ వద్ద ఖాజీపేట--బద్వేల్ ప్రధాన రహదారిపై వాహన తనిఖీలు నిర్వహించారు. నాగసానిపల్లె వైపు నుంచి వచ్చిన రెండు వాహనాల్లోని వ్యక్తులు పోలీసులను చూసి అటవీ ప్రాంతం వైపు పారిపోవడానికి ప్రయత్నించగా ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వాహనాలను తనిఖీ చేయగా 37 ఎర్రచందనం దుంగలు లభించాయి. అరెస్టయిన వారిని ఇడగొట్టు శ్రీనివాసులు, ఇడగొట్టు నాగేంద్ర, ఇడగొట్టు సుబ్బరాయుడు, బత్తల వెంకటసుబ్బయ్య, ఓర్సు చంద్రగా గుర్తించారు. వారి నుంచి 37 ఎర్రచందనం దుంగలు, 574 కిలోల బరువు, ఒక బొలెరో పికప్ వాహనం, ఒక సుజుకీ డిజైర్ కారును స్వాధీనం చేసుకున్నారు.మూడు కేసుల్లో నిందితులను అరెస్టు చేసి ఎర్రచందనం దుంగలు, అక్రమ రవాణాకు ఉపయోగించిన వాహనాలను స్వాధీనం చేసుకున్న మన్నూరు అండర్‌గ్రౌండ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ లింగప్ప, టి. సుండుపల్లి ఇన్‌స్పెక్టర్ ఏ. సురేష్‌రెడ్డి, ఖాజీపేట పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్ కె. రమణారెడ్డి, రెడ్ సాండర్స్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సి. శంకర్‌రెడ్డి, సిబ్బందిని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎర్రచందనం చెట్లను నరికినా, దాచినా, కొనుగోలు చేసినా, రవాణా చేసినా లేదా అక్రమ కార్యకలాపాలకు సహకరించినా సంబంధిత వారిపై కఠినమైన కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే పునరావృత నేరస్తులపై పీడీ యాక్ట్ అమలు చేస్తామని తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రజలకు ఎర్రచందనం అక్రమ నరికివేత, రవాణాకు సంబంధించిన సమాచారం తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.

# మదనపల్లెలో పర్యటించిన ఏపీ ఇంజనీరింగ్ చీఫ్ ప్రభాకర్

## - ఎమ్మెల్యే షాజహాన్ బాషాతో కలిసి సొరంగ మార్గాలు పరిశీలన

**మదనపల్లె (ప్రజా సీమ) :**

ఎల్నినో ప్రభావంతో తీవ్ర నీటిఎద్దడి నెలకొన్న నేపథ్యంలో హంద్రీ-నీవా కాలువ ద్వారా నీటి తరలింపుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలివ్వడంతో మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా ప్రజల దాహార్తిని తీర్చేందుకు ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా మిట్ట ప్రాంతంలో ప్రవహిస్తున్న కాలువ ద్వారా దిగువ ప్రాంతంలోని చెరువులను నింపే కార్యక్రమాన్ని చేపట్టారు.బుధవారం ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ చీఫ్ ప్రభాకర్ నీటి తరలింపు కార్యక్రమాలని పరిశీలించేందుకు మదనపల్లికి రావడంతో ఎమ్మెల్యే షాజహాన్ బాషా ఇంజనీరింగ్ చీఫ్ ప్రభాకరతో కలసి చిప్పిలి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్,అమ్మచెరువు,కోళ్లబైలు సమీపంలోని సొరంగ మార్గాన్ని పరిశీలించారు.పదిరోజులకు పైగా ప్రవహించే హంద్రీ-నీవా జలాలను వీలైనంత ఎక్కువగా వాడుకొని చెరువులు నింపే కార్యక్రమం చేపట్టేందుకు ప్రణాళికలను రూపొందించారు.ఈ సందర్భంగా ఇంజనీరింగ్ చీఫ్ ప్రభాకర్,ఎమ్మెల్యే షాజహాన్ బాషాలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కృష్ణా జలాలను హంద్రీ-నీవా కాలువ ద్వారా కృష్ణ జలాలను కుప్పం వరకు తరలించే కార్యక్రమం చేపడుతున్నామని,నీటి ఎద్దడి నెలకొన్న నేపథ్యంలో మదనపల్లె పరిసర ప్రాంతాల్లోని చెరువులను నింపేందుకు వీలైనన్ని ఎక్కువ నీళ్లు తరలించే కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమీల,స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు రాటకొండ శ్రీనివాసులు నాయుడు,బీదం గురునాథ్ యాదవ్,రమేష్ రెడ్డి,రెడ్డి రాయల్,చల్లా,మోహన్ రెడ్డి,యర్రబెల్లి వెంకటరమణారెడ్డి,కేవీ నాగరాజు,మోడం సిద్ధప్ప,రామిశెట్టి కృష్ణ (కమలామర్రి),మండిపల్లి మధుసూదన్ రెడ్డి,బాలమాలి శేఖర్,నవీన్ చౌదరి,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# కలకడ మండలంలో ఉపాధి హామీ పనులపై

## డీడబ్ల్యాఎంఏ పీడీ వెంకటరత్నం క్షేత్రస్థాయి పరిశీలన

**కలకడ ప్రజాసీమ :**

మండలంలో ఉపాధి హామీ పథకం పనులను వేగవంతం చేసి, కూలీలకు ఎక్కువగా పనిదినాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా డీడబ్ల్యాఎంఏ పీడీ వెంకటరత్నం సూచించారు. బుధవారం బాలయ్యగారిపల్లె గ్రామ పంచాయతీలో ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించారు.ఈ సందర్భంగా వి.బి.జి.ఆర్.ఏ.ఎం పరిధిలో జరుగుతున్న క్యాటిల్ పాండ్ పనులను పీడీ పరిశీలించారు. పనుల పురోగతి, కూలీల హాజరు, పనుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి, శ్రామికులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పనులను నాణ్యతతో, నిర్దేశిత సమయంలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.
అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో టీఏలు, ఎఫ్‌ఏలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. తక్కువ ప్రగతి ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామాల్లో అందుబాటులో ఉన్న కూలీలకు నిరంతరం ఉపాధి కల్పిస్తూ కనీస మ్యాన్‌డేస్ సాధించేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఈసీ, టీఏలు, ఎఫ్‌ఏలు, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం





## తెదేపా నియోజకవర్గ ఇన్ఛార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

## కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన చమర్తి

**రాజంపేట,(ప్రజా సీమ)**

రాబోయే స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమష్టి కృషితో ముందుకు సాగాలని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పిలుపునిచ్చారు.బుధవారం నాడు రాజంపేట పట్టణం,స్థానిక ఎన్ కె ఎన్ కళ్యాణ మండపం నందు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశానికి పార్టీ నియోజకవర్గ పరిశీలకులు భీమినేని చిట్టిబాబు తో కలిసి చమర్తి జగన్ మోహన్ రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని,క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతానికి కృషి చేయాలని చమర్తి సూచించారు. అంతేకాకుండా గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా కార్యకర్తలంతా ఐక్యతతో పనిచేసి పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని చమర్తి జగన్ మోహన్ రాజు కోరారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని,స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని చమర్తి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర డైరెక్టర్లు/మార్కెట్ చైర్మన్లు/సొసైటీ చైర్మన్లు/రాష్ట్ర కమిటీ సభ్యులు/పార్లమెంట్ కమిటీ సభ్యులు/మండల అధ్యక్షులు/ప్రధాన కార్యదర్శులు/పట్టణ అధ్యక్షులు/గ్రామ అధ్యక్షులు/బూత్ కన్వీనర్లు/అనుబంధ సంఘాల అధ్యక్షులు/పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిత్యవసర సరుకుల ధరల నియంత్రణలో.

## - చంద్రబాబు ప్రభుత్వం ఘోర వైఫల్యం

## - ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**

నిత్యవసర సరుకుల ధరల నియంత్రణలో చంద్రబాబు ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏడాది కాలంలోనే నిత్యవసర సరుకుల ధరలు 25 శాతం నుంచి 150 శాతం వరకు పెరిగాయన్నారు. కిలో బియ్యం ధర గతేడాది రూ. 60-69 లకు అయిందన్నారు. కందిపప్పు, వంటనూనేలు, ఉల్లి, ఎండుమిర్చి, చక్కెర, కాయగూరల ధరలు విపరీతంగా పెరిగాయన్నారు. దీనికి తోడు పెట్రోల్, డీజల్ ధరలు రేట్లు అమాంతంగా పెరిగాయని, ఎరువుల ధరలు బస్తాపై రూ. 500 పెరిగిందన్నారు. స్వర్ణాంధ్ర దేవుడు ఎరుగు రాష్ట్రం దుఖ ఆంధ్రగా తయారైందన్నారు. చౌకధర దుకాణాల ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులు సరఫరా చేయాలని తులసిరెడ్డి ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. లేదంటే రాబోయే స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించి గుణపాఠం చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రసాద్ గౌడ్, విజయ భాస్కర్, అమర్నాథరెడ్డి, ఉత్తన్న, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# గోశాల అభివృద్ధికి సహకరించండి

## ట్రస్టు అధినేత, రేవూరి, వెంకట నరసింహ స్వామి

**సిద్ధవటం ప్రజా సీమ**

శ్రీ లక్ష్మీనరసింహ స్వామి గోశాల అభివృద్ధికి తన వంతు ప్రతి ఒక్కరు సహకరించాలని శ్రీ పెనుసుల లక్ష్మీ నరసింహస్వామి గోశాల ట్రస్ట్ అధినేత రేవూరి వెంకట నరసింహ స్వామి తెలిపారు ఈ సందర్భంగా ఆయన మండలంలోని, ఆవుల మారెమ్మ గుట్ట సమీపాన బుధవారం మాట్లాడుతూ గోశాలలో గోమాతలు 100 పైబడి ఉన్నాయని వర్షం వస్తే చాలా ఇబ్బంది పడుతున్నామని గోమాతలకు రేకుల షెడ్లు నిర్మాణం కొరకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే రోడ్డు గుత్తేదారులు కొంత భాగం రేకుల షెడ్లు నిర్మించారని ప్రతి ఒక్కరూ గోశాల అభివృద్ధి కొరకై సహకరించాలని గోమాతలకు నిలువు నీడ లేకుండా పోతుందని ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు, ఎవరైనా సహాయ కార్యక్రమాల చేయదలచిన వారు (9704596346) మొబైల్ నెంబర్ కు సంప్రదించి అభివృద్ధికి సహకరించాలన్నారు



# పుంగనూరులో పర్యటించిన ఎంపీ మిథున్ రెడ్డి!

## వైసీపీ నాయకులను కార్యకర్తలను ఇబ్బంది పెడితే ఊరుకోను!

పుంగనూరు ప్రజా సీమ :

పట్టణంలోని ఆర్ఆర్ కళ్యాణ మండపంలో బుధవారం ఏర్పాటుచేసిన సమావేశం లో రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ పుంగునూరు అభివృద్ధి కావాలంటే వైఎస్ఆర్ పార్టీని గెలిపించుకోవాలని అన్నారు.తనను ఇబ్బందులకు గురిచేసినా తాను సహిస్తానని, మా కార్యకర్తలు నాయకులు జోలికి వస్తే ఊరుకోను అన్నారు . మంచితనానికి చేతకానితనానికి చాలా తేడా ఉందని వ్యాఖ్యానించారు. నియోజకవర్గ ప్రజలకు నీరు ఇచ్చే దిక్కు, రోడ్లు వేసే దిక్కు కూటమి ప్రభుత్వానికి లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ అలీమ్ భాష, ఎంపీపీ భాస్కర్ రెడ్డి, షరీఫ్, మాజీ ఎంపీ రెడ్డప్ప, కొండవీటి నాగభూషణం, కొత్తపల్లి చెంగారెడ్డి, వెంకట్ రెడ్డి యాదవ్, ఆవుల అమరేంద్ర, రాజేష్, రాజశేఖర్, నక్క బండ సూరి, అమ్ము, జయరాం రెడ్డి పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నులిపురుగుల నిర్మూలనతోనే మెరుగైన ఆరోగ్యం: వైద్యాధికారి శేఖర్

పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:

నులిపురుగుల నిర్మూలనతోనే పిల్లలలో మెరుగైన ఆరోగ్యం సాధ్యమవుతుందని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శేఖర్ పేర్కొన్నారు. బుధవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు శేఖర్, అశ్వినిచంద్రల సంయుక్త ఆధ్వర్యంలో 'జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం' సందర్భంగా మండల స్థాయి అధికారుల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యాధికారి శేఖర్ మాట్లాడుతూ.. రాబోయే సెప్టెంబర్ 25వ తేదీన మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మరియు కళాశాలల్లో 1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ 'ఆల్బెండజోల్ 400 ఎంజి మాత్రలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ మాత్రలు వేసుకోవడం ద్వారా రక్తహీనత నివారించబడటమే కాకుండా, శరీరంలో పోషక విలువల గ్రహణ శక్తి పెరుగుతుందని వివరించారు.సెప్టెంబర్ 25న మాత్రలు తీసుకోలేకపోయిన పిల్లల కోసం అక్టోబర్ 5వ తేదీన 'మాప్-అప్ డే'నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అంగన్వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, మరియు వైద్య సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్, ఇన్చార్జ్ ఎంపీడీవో, వైద్యారోగ్య శాఖ సిబ్బంది మరియు ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# జడ్పీటిసికీ ఘన సన్మానం. మండలాభివృద్ధికి విశేష కృషి

## - ఎంపిటిసి సభ్యులు

వేంపల్లె ప్రజాసీమ:

మండల అభివృద్ధిలో జడ్పీటిసి సభ్యుడు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి విశేష కృషి చేశారని, అనునిత్యం ప్రజా సేవే తన సంకల్పంగా కొనసాగిందని ఎంపిటిసి సభ్యులు కొనియాడారు. బుధవారం స్థానిక ఎంపిడిఓ సభా భవనంలో చివరి సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి పదవీకాలం ముగింపు నేపథ్యంలో ఎంపిటిసి సభ్యులు ఆయనకు ప్రత్యేక శాలువలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. తన ఐదేళ్ల జడ్పీటిసి పదవీకాలంలో వేంపల్లె మండలాభివృద్ధికీ, ప్రజా సమస్యల పరిష్కారానికి విశేష సేవలు అందించారని వెల్లడించారు. తన రాజకీయ ప్రస్థానంలో గడిచిన ఐదేళ్ల జడ్పీటిసి సభ్యునిగా వేంపల్లె మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు బీజం పోశారని, వేంపల్లె మండల అభివృద్ధి ప్రధాతగా పేరు పొందారని ఎంపిటిసిలు వివరించారు. భవిష్యత్ లో కూడా ప్రజా సేవల్లో కొనసాగి.. ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు కటిక చంద్రశేఖర్, మణిగోపాల్ రెడ్డి, భారతి, పద్మా జయలక్ష్మి, హబిబుల్లా, రహంతుల్లా ఖాన్, రవిశంకర్ రెడ్డి, ప్రదీప్ కుమార్ రెడ్డి, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ బాషా, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, బాబాషరీఫ్, మస్తాన్ రెడ్డి, రాజ్ కుమార్, కమతం రాజా, పోలేపల్లి గణేష్, ముత్యాల బాబు, అంజీ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.




# భూకంపాల నిర్మూలనకు నాణ్యమైన నిర్మాణ పద్ధతులు అవసరం

## - మిట్స్‌లో ఇంజినీరింగ్ సిస్మాలజీపై అతిథి ఉపన్యాసం





మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలో గల (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలోని సివిల్ ఇంజినీరింగ్ విభాగం వారు బుధవారం అమెరికన్ సొసైటీ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్ (ఏఎస్ సిఈ) వారి ఆధ్వర్యంలో ఏఐసిటిఈ (అఖిల భారత సాంకేతిక విద్యా మండలి),న్యూఢిల్లీ వారి సహకారంతో విద్యార్థులకు భూకంప ఇంజినీరింగ్ మరియు గత భూకంపాల సాంకేతిక విశ్లేషణ ద్వారా నేర్చుకోవాల్సిన అంశాలపై అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ,సూరత్‌కల్ రిటైర్డ్ ప్రొఫెసర్ (హెచ్ఏజి),కట్టా వెంకటరమణ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భూకంపాల ప్రాథమిక సూత్రాలు,భూకంప తరంగాల స్వభావం,సీస్మోగ్రాఫ్‌ల పనితీరు మరియు భూకంపాలను శాస్త్రీయంగా నమోదు చేసే విధానాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. హిమాలయా ల ఆవిర్భావానికి సంబంధించిన టెక్టానిక్ కదలికలు,వాటి ప్రభావంతో ఏర్పడే భూకంప కార్యకలా పాలను వివరించారు.ఆనకట్టలు, జలాశయాల వల్ల భూకంప కార్యకలాపాలపై కలిగే ప్రభావం,భూకంప నిరోధక పరికర నిర్మాణాల రూపకల్పన,భవనాల నిర్మాణంలో పాటించాల్సిన సాంకేతిక ప్రమాణాలు ,భూకంపాలను తట్టుకునేలా భవనాల రూపకల్పనలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.గతంలో సంభవించిన వివిధ భూకంపాల కేస్ స్టడీలను ప్రస్తావిస్తూ ఆయా విపత్తుల సమయంలో భవనాలకు జరిగిన నష్టం,నిర్మాణ వైఫల్యాలకు దారితీసిన కారణాలు మరియు వాటి నుంచి ఇంజినీరింగ్ రంగం నేర్చుకున్న పాఠాలను విద్యార్థులకు వివరించారు. గత భూకంపాల అనుభవాలను భవిష్యత్‌లో సురక్షితమైన, మన్నికైన నిర్మాణాల రూపకల్పనకు ఉపయోగించుకోవాలని సూచించారు.భూకంప నిరోధక నమూనాలపై ప్రయోగాత్మక ప్రదర్శనలు నిర్వహించి,భూకంప సమయంలో భవనాల ప్రవర్తనను విద్యార్థులకు ప్రాక్టికల్‌గా వివరించారు. భూకంప ఇంజినీరింగ్‌లో పరిశోధనా అవకాశాలు, ఆధునిక నిర్మాణ సాంకేతికతలు మరియు భూకంప నిరోధక డిజైన్ విధానాలపై అవగాహన కల్పించారు.భూకంపాలను పూర్తిగా నివారించడం సాధ్యం కాకపోయినా,శాస్త్రీయ అవగాహన,సరైన డిజైన్,నాణ్యమైన నిర్మాణ పద్ధతులు మరియు భూకంప నిరోధక ప్రమాణాలను పాటించడం ద్వారా ప్రాణ,ఆస్తినష్టాన్ని గణనీయంగా తగ్గించవచ్చునని ఆయన తెలిపారు.నిర్మాణ రంగంలో భద్రత,మన్నిక మరియు నాణ్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని,భవిష్యత్ సివిల్ ఇంజినీర్లు సమాజానికి సురక్షితమైన మరియు స్థిరమైన మౌలిక వసతులను అందించే దిశగా పనిచేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీన్-స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ డాక్టర్ దీపాంకర్ రాయ్, విభాగాధి పతి డాక్టర్ ఎన్.విజయకుమార్,కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.ఇమ్రాన్,అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమాలను టీడీపీ సభలుగా మార్చడం అభ్యంతరకరం

## - ప్రజాప్రతినిధుల ప్రోటోకాల్‌ను అధికారులు పాటించాలి

## - వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ హితవు

మదనపల్లె (ప్రజా సీమ) :

ప్రభుత్వ నిధులతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు అధికారిక ప్రభుత్వ కార్యక్రమాలా లేక తెలుగుదేశం పార్టీ సభలా అనే అనుమానం ప్రజల్లో కలిగే విధంగా కార్యక్రమాలను నిర్వహించడం సరికాదని వైఎస్సార్‌సీపీ మదనపల్లె నియోజకవర్గ సమన్వయకర్త ఎస్.నిసార్ అహ్మద్ అన్నారు.ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులకు ప్రోటోకాల్ పాటించడంలో అధికారుల వైఖరిపై వైఎస్సార్‌సీపీ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.ఈ మేరకు పట్టణంలోని అవెన్యూ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నిసార్ అహ్మద్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె,రాయచోటి,బి.కొత్తకోట,పుంగన వారు పట్టణ స్థానిక సంస్థల పరిధిలో మొత్తం సుమారు రూ.94 కోట్ల విలువైన హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్.ఏ.ఎం) అభివృద్ధి పనులకు ప్రభుత్వం ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు.ఇందులో మదనపల్లెకు రూ.27 కోట్లు,రాయచోటికి రూ.35 కోట్లు,బి.కొత్తకోటకు రూ.12 కోట్లు,పుంగనూరుకు రూ.20 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.ప్రభుత్వ నిధులతో చేపట్టే అభివృద్ధి పనులు ఏ ఒక్క రాజకీయ పార్టీకి చెందినవి కావు.అవి ప్రజల కోసం,ప్రజల పన్నుల ద్వారా అమలు చేసే ప్రభుత్వ కార్యక్రమాలు.అలాంటి కార్యక్రమాలకు రాజకీయ రంగు పులమడం,అధికారిక వేదికలను ఒక రాజకీయ పార్టీ కార్యక్రమం మాదిరిగా నిర్వహించడం ప్రజాస్వామ్య సంప్రదా యాలకు విరుద్ధమన్నారు .ప్రభుత్వ,స్థానిక సంస్థల కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులకు పాటించాల్సిన ప్రోటోకాల్‌ను ప్రభుత్వం స్పష్టంగా నిర్దేశించిందని నిసార్ అహ్మద్ గుర్తు చేశారు.ఈ మార్గదర్శకాలను అధికారులు కచ్చితంగా పాటించాలని ఆదేశించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.సాక్షాత్తూ జిల్లా కలెక్టర్ సమక్షంలోనే మదనపల్లెలో ప్రజాప్రతినిధులు కానివారిని ,ఎటువంటి అధికారిక హోదా లేని వ్యక్తులను ప్రభుత్వ కార్యక్రమ వేదికపై ఎలా కూర్చోబెడతారని ఆయన ప్రశ్నించారు.అదేవిధంగా పుంగనూరు,బి.కొత్తకోట ప్రాంతాల్లో సంబంధిత శాసనసభ్యులకు తగిన ప్రోటోకాల్ ఇవ్వలేదనే అభ్యంతరాలు వ్యక్తమవుతు న్నాయని ఆయన అన్నారు.ప్రోటోకాల్ విషయంలో ఉన్నతాధికారులు కూడా రాజకీయ ఒత్తిళ్ల ముందు నిస్సహాయులుగా మిగిలిపోయే పరిస్థితి రావడం ఆందోళనకరమన్నారు. మాజీ కౌన్సిలర్ ప్రసాదబాబు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమానికి ఎవరు ముఖ్య అతిథి,ఎవరు కార్యక్రమ అధ్యక్షుడు,ఎవరిని

### ప్రోటోకాల్ తప్పనిసరిగా అమలు చేయాలి

జిల్లాలో జరిగే అధికారిక కార్యక్రమాలను



ఆహ్వానించాలి,ఎవరికి ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వాలి అనే విషయాలను వ్యక్తిగత రాజకీయ ప్రాధాన్యతల ఆధారంగా కాకుండా జీవో నెంబర్ 520లో నిర్దేశించిన ప్రోటోకాల్ ప్రకారం నిర్ణయించాలని డిమాండ్ చేశారు.ప్రజల పన్నుల ద్వారా,ప్రభుత్వ నిధులతో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు ఏ ఒక్క పార్టీకి చెందినవి కావని,అవి ప్రజలకు సంబంధించిన ప్రభుత్వ కార్యక్రమా లన్నారు. రాజకీయ సభలుగా మార్చకుండా,ప్రజలచే ఎన్నికైన అన్నిస్థాయిల ప్రజాప్రతినిధులకు ప్రభుత్వం నిర్దేశించిన ప్రోటోకాల్ ప్రకారం గౌరవం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి,మాధవ రెడ్డి,చిప్పిలి మల్లికార్జున నాయుడు, బొమ్మిశెట్టి మధు,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,సాంబశివా రెడ్డి,శంకరానంద స్వామి,మాలెపాడు చలపతి,ముజీబ్, విజయక ుమార్ ,వెంకటరమణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు

## - ఏపీ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.స్మరణ్ రాజ్

మదనపల్లె (ప్రజా సీమ) :

రాష్ట్రవ్యాప్తంగా హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.స్మరణ్ రాజ్ తెలిపారు.బుధవారం మదనపల్లెలోని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం వద్ద హెచ్ఐవీ/ఎయిడ్స్ అవగాహన కళాజాతా కార్యక్రమాన్ని ఏపీ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.స్మరణ్ రాజ్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు,జిల్లా ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ ఎల్.రాధిక మాట్లాడుతూ యువతకు హెచ్ఐవీపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ఎయిడ్స్ సురక్ష కార్యక్రమంలో భాగంగా అధిక ప్రమాదం ఉన్న కేసులను గుర్తించి హెచ్ఐవీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.హెచ్ఐవీ నిర్ధారణ అయిన వారికి వెంటనే ఏఆర్‌టీ కేంద్రాల ద్వారా మందులు అందిస్తున్నట్లు వివరించారు.పట్టణాలు,గ్రామాల్లో కళాజాతా బృందాల ద్వారా హెచ్ఐవీ ఎలా సంక్రమిస్తుంది,వ్యాధి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు .హెచ్ఐవీతో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్ష చూపరాదని సూచించారు .హెచ్ఐవీ,ఎస్‌టీఐ,క్షయ వ్యాధులపై కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు.ఈ నెల 29న విజయవాడలో రాష్ట్రస్థాయి 5కే మారథాన్ రన్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ జాయింట్ డైరెక్టర్ సుకుమార్,ఉమ్మడి జిల్లాల దిశ క్లస్టర్



ప్రోగ్రామ్ మేనేజర్ వేంపల్లి భాస్కర్,జిల్లా సూపర్‌వైజర్ ప్రసాద్,ఆనంద్,ఎన్జీవో ప్రాజెక్ట్ మేనేజర్లు పురుషోత్తం,శ్రీనివాసులు ,అలావలి,ఓబులేసు,స్వాతి తదితరులు పాల్గొన్నారు.

### ఏఆర్‌టీ కేంద్రంలో ఆకస్మిక తనిఖీ

అనంతరం ఏపీ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.స్మరణ్ రాజ్ మదనపల్లె జిల్లా ఆసుపత్రిలోని ఏఆర్‌టీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.మెడికల్ ఆఫీసర్‌తో పాటు సిబ్బందిని వివిధ అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.కేంద్రంలోని రికార్డులను పరిశీలించి,అందుతున్న సేవలపై సమీక్షించారు.

# సామాన్యుడి ఆకాశయానం నుంచి వికసిత్ భారత్ దిశగా ఉడాన్

## - చిన్న నగరాలు, పట్టణాలు, మారుమూల ప్రాంతాలను ప్రధాన నగరాలతో అనుసంధానం

## - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్

**వేంపల్లె ప్రజాసీమ:**

సామాన్య పౌరుడికి విమాన ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2016లో ప్రారంభించిన ఉడాన్--ఉడే దేశ్ కా ఆమ్ నాగరిక్ పథకం ప్రాంతీయ విమాన కనెక్టివిటీలో గణనీయమైన మార్పు తీసుకొచ్చిందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ తెలిపారు. చిన్న నగరాలు, పట్టణాలు, మారుమూల ప్రాంతాలను ప్రధాన నగరాలతో అనుసంధానించడంలో ఈ పథకం కీలక పాత్ర పోషించిందన్నారు. 2026 జూలై నాటికి ఉడాన్ ద్వారా 95 విమానాశ్రయాలు, హెలిపోర్టులు, వాటర్ ఏరోడ్రోమ్‌లను కలుపుతూ 679 మార్గాలు అందుబాటులోకి వచ్చాయని, 3.58 లక్షలకు పైగా విమాన సర్వీసులు నడిచి 1.68 కోట్ల మంది ప్రయాణికులు ప్రయోజనం పొందారని తెలిపారు. 2014లో 74గా ఉన్న ఆపరేషనల్ విమానాశ్రయాల సంఖ్య 2026 నాటికి 165కు పెరిగిందన్నారు. ప్రాంతీయ విమాన సేవలను మరింత విస్తరించేందుకు కేంద్రం మోడిఫైడ్ ఉడాన్ పథకానికి ఆమోదం తెలిపిందని, పదేళ్ల కాలానికి రూ.28,840 కోట్ల కేటాయింపులతో కొత్త విమానాశ్రయాలు, హెలిప్యాడ్ల అభివృద్ధి, ప్రాంతీయ విమాన సర్వీసులకు నిధులు అందించనున్నట్లు తెలిపారు. ఉడాన్ పథకం వికసిత్ భారత్--2047 లక్ష్యంలో మౌలిక వసతుల విస్తరణకు కీలక అడుగని గాలి హరిప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్, కిసాన్ మోర్చా మండలశాఖ అధ్యక్షుడు రంగారెడ్డి, దశరథ, ముద్ది శివకృష్ణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




# సిద్ధవటంలో పోషణ మాసంపై అవగాహన

**సిద్ధవటం ప్రజా సీమ**

సిద్ధవటంలోని 6,8 వార్డుల అంగన్వాడీ కేంద్రాల్లో 'పోషణ మాసం-2026..మన అంగన్వాడీ--మన బాధ్యత' కార్యక్రమంలో భాగంగా బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కడప అర్బన్ ఐసిడిఎస్ ఇంచార్జ్ సీడీపీవో ఎం.సుగుణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సూపర్వైజర్లు దీప,శ్రీవిద్య పాల్గొని పోషకాహారం,ఆరోగ్య పరిరక్షణ, ఆహార వైవిధ్యంపై అవగాహన కల్పించారు.గర్భిణులు, బాలింతలు చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు,ఆకుకూరలు, పండ్లు, ప్రోటీన్లు అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలని సూచించారు.ఆరేళ్లలోపు పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని తెలిపారు. కార్యక్రమంలో తల్లులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# సేవా కార్యక్రమాలతో వాసవి క్లబ్ ఆవిర్భావ దినోత్సవం

## - జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

## - ప్రెసిడెంట్ వివి కృష్ణారావు వెల్లడి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రి ప్రసూతి వార్డులో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని మదనపల్లె వాసవి క్లబ్ ప్రెసిడెంట్ వివి కృష్ణారావు తెలిపారు.ఈ సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించి వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఉద్దేశ్యాన్ని తెలియజేయడం జరిగిందన్నారు.ప్రసూతి వార్డులో సుమారు వందమంది రోగులకు పండ్లు పంచి పెట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రెసిడెంట్ వివి కృష్ణారావు,సెక్రటరీ ఈ వినయ్ కుమార్,ట్రెజరర్ కోటచంద్రశేఖర్ గుప్తా,ఫాస్ట్ ప్రెసిడెంట్స్ ఏవి శివప్రసాద్,అక్కిశెట్టి శ్రీనాథ్,సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బికే అనిల్ కుమార్,ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు చిత్తలూరి శ్రీరాములు,సూరె విజయ్ కుమార్,సభ్యులు వై.సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# గుండెపోటుతో మృతి చెందిన కుంటుంబానికి భరోసా

## అతికారి కృష్ణ ఆర్ధిక సహాయం

**సిద్ధవటం (ప్రజా సీమ )**

మండలంలోని ఎస్. రాజంపేట వాసి ఎద్దుల విజయ్ కుమార్ గుండె పోటుతో 20వ తేదీన మృతి చెందగా తానున్నానంటూ రాజంపేట పార్లమెంట్ జనసేన సమన్వయ కర్త అతికారి కృష్ణ భరోసా నిచ్చారు. మృతుని కుటుంబానికి అతికారి కృష్ణ తరుపున సిద్దవటం ఏఎంసీ డైరెక్టర్ మహబూబ్ బాషా (బాబి) బుధవారం ఆర్థిక సహాయాన్ని మృతుని కుమారునికి అందించారు. అలాగే ఆ కుటుంబానికి జనసేన పార్టీ తరుపున ప్రగాఢ సంతాపం తెలిపారు.



# ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న జిల్లా ఈగల్ టీం

## - అభినందించిన జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

డ్రగ్స్ నిర్మూలన,ఎన్.డి.పీ.ఎస్ కేసుల్లో విశేష సేవలందించిన జిల్లా ఈగల్ సెల్ సభ్యుడు పి.శ్రీనివాసులుకు రాష్ట్రస్థాయిలో ప్రతిష్ఠాత్మక ఈగల్ ఎక్సలెన్స్ అవార్డు దక్కింది.విజయవాడలో ఈగల్ ఐజీపీ ఆకే రవికృష్ణ ఐపీఎస్ సమక్షంలో రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా శ్రీనివాసులు ఈ పురస్కారాన్ని అందుకున్నారు.అవార్డు సాధించి జిల్లా పోలీసు శాఖకు పేరు తెచ్చిన ఆయనను బుధవారం మదనపల్లెలో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ప్రత్యేకంగా అభినందించారు.ప్రతి పోలీసు అధికారి శ్రీనివాసులును స్ఫూర్తిగా తీసుకొని,జిల్లాను పూర్తిగా డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా అంకితభావంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు.




# నిస్వార్థ సేవలకు నిలువెత్తు ప్రతిరూపం డాక్టర్ అప్పినపల్లి

## - చైతన్య సర్వీస్ సొసైటీ నిర్వాహకులు ప్రశంసలు

## - చిన్నారులు,వృద్ధులకు అన్నవితరణ కార్యక్రమం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

ఏబీసీ ఫౌండేషన్ అధినేత,విధాత సినిమా హీరో (ప్రొడ్యూసర్),విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు,సమాజ సేవలో తనదైన ముద్ర వేసిన ప్రముఖ సేవామూర్తి లయన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో ప్రత్యేక సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.మదనపల్లి దేవతా నగర్‌లోని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థలో ఆశ్రయం పొందుతున్న చిన్నారులకు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించిన ఆయన,అనంతరం బీకేపల్లిలో చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆనంద వృద్ధాశ్రమంలోని వృద్ధులకు కూడా ప్రేమతో అన్నదానం చేశారు.కేవలం ఆహారం అందించడం మాత్రమే కాకుండా,అక్కడి చిన్నారులు మరియు వృద్ధుల యోగక్షేమాలను ఆప్యాయంగా అడిగి తెలుసుకుని,వారితో కలిసి భోజనం చేయడం అందరినీ కదిలించింది.పిల్లల ముఖాల్లో ఆనందాన్ని,వృద్ధుల హృదయాల్లో ఆత్మీయతను నింపిన ఈ కార్యక్రమం అక్కడి విధులు నిర్వహిస్తున్న వారికి అవ్యతాతలని భావోద్వేగానికి గురిచేసింది.వేలాది మందికి ఉచిత కంటి క్యాటరాక్ట్ శస్త్రచికిత్సలు చేయించి చూపు వెలుగులు ప్రసాదించిన ఆరోగ్య దాతగా,సమాజంలో నిరుపేదలకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న లయన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి నిజమైన మానవతావాది అని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ ప్రశంసించారు.ఈ సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రటరీ ఎ.కవితా రాణి మాట్లాడుతూ మదనపల్లి కీర్తి ప్రతిష్ఠలను విశ్వవ్యాప్తంగా చాటుతూ,సేవనే తన జీవిత ధ్యేయంగా ఎంచుకుని అనేక మంది జీవితాల్లో వెలుగులు నింపుతున్న లయన్ డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి ఎంతో మందికి స్ఫూర్తిదాయకమన్నారు.ఆయన జన్మదినం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ,సమాజం కోసం చేస్తున్న సేవలకు శతకోటి వందనాలు అర్పిస్తున్నామన్నారు.అనంతరం సంస్థ తరపున డా.అప్పినపల్లి భాస్కరాచారిని శాలువాతో ఘనంగా సత్కరించి,జ్ఞాపికను అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడం,నిరాశలో ఉన్నవారికి ఆశను అందించడం,చూపులేని వారికి వెలుగును ప్రసాదించడం ఇవే నిజమైన పుట్టినరోజు వేడుకలని డాక్టర్ భాస్కరాచారి సేవా తత్వాన్ని డాక్టర్ జీవిఎస్ బాబు ప్రశంసించారు.






# తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ఉద్యాన రైతులు అప్రమత్తంగా ఉండాలి

## కోతకు సిద్ధమైన పంటలను వెంటనే మార్కెట్‌కు తరలించాలి: ఉద్యాన శాఖ

**పిఠాపురం : (ప్రజా సీమ )**

తుఫాను ప్రభావంతో ఈ నెల 23వ తేదీ నుంచి 26వ తేదీ వరకు గంటకు సుమారు 60 నుంచి 90 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పిఠాపురం నియోజకవర్గంలోని పిఠాపురం, గొల్లప్రోలు, యు.కొత్తపల్లి మండలాల ఉద్యాన పంటల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఉద్యాన శాఖ అధికారి వై. సోమరాజశేఖర్ సూచించారు.

ప్రస్తుతం పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. ముఖ్యంగా కోతకు సిద్ధంగా ఉన్న అరటి గెలలు, బొప్పాయి, పచ్చిమిరప, టమాటా తదితర పంటలను వీలైనంత త్వరగా కోసి మార్కెట్‌కు తరలించాలని సూచించారు.అరటి తోటల్లో అభివృద్ధి దశలో ఉన్న గెలలకు వెదురు కర్రలతో బలమైన సపోర్ట్ ఇవ్వాలని, మొక్కలు గాలికి నేలకొరగకుండా అవసరమైన చోట అదనపు స్టేకింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. బొప్పాయి మొక్కలకు కూడా తగిన సపోర్ట్ అందించడంతో పాటు నీరు నిల్వ కాకుండా డ్రైనేజీ ఏర్పాటు చేయాలన్నారు.పచ్చిమిరప, టమాటా తదితర కూరగాయలను దశలవారీగా కోత చేపట్టి మార్కెట్‌కు తరలించాలని, పందిళ్లపై సాగు చేస్తున్న పంటలకు స్తంభాలు, వైర్లు, తాళ్లను బిగించి అదనపు రక్షణ కల్పించాలని సూచించారు. కాకరకాయ, బీరకాయ, సొరకాయ, ఆకాకర, దొండకాయ వంటి పందిరి పంటలకు పందిళ్లు బలంగా ఉన్నాయో పరిశీలించి అవసరమైన చోట అదనపు సపోర్ట్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.నీటి పారుదలపై ప్రత్యేక శ్రదభారీ వర్షాల నేపథ్యంలో పొలాల చుట్టూ ఎత్తైన మడులు, బండ్లు ఏర్పాటు చేసి వర్షపు నీరు పొలాల్లోకి చేరకుండా చూడాలని ఉద్యాన శాఖ సూచించింది. అధికంగా వచ్చిన నీరు బయటకు వెళ్లేందుకు ట్రెంచ్‌లు, డ్రైనేజీ కాలువలు సిద్ధం చేసుకోవాలని తెలిపింది. కాలువల్లో మట్టి, కలుపు, చెత్త పేరుకుపోకుండా ముందుగానే శుభ్రం చేయాలని, పొలాల్లో నీరు ఎక్కువసేపు నిల్వ ఉండకుండా రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించింది. తుఫాను సమయంలో పంట నష్టాన్ని తగ్గించేందుకు కోతకు సిద్ధంగా ఉన్న పంటలను ముందుగానే కోసి మార్కెట్‌కు తరలించడం, మొక్కలు--పందిళ్లకు తగిన సపోర్ట్ ఇవ్వడం, పొలాల్లో నీటి పారుదల సక్రమంగా ఉండేలా చర్యలు చేపట్టడం అత్యంత ముఖ్యమని ఉద్యాన శాఖ అధికారి వై. సోమరాజశేఖర్ తెలిపారు. రైతులు తమ పొలాలను నిరంతరం పరిశీలిస్తూ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు




Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma